చిరస్మణీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

చిరస్మణీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా పరిధిలోని 23వ డివిజన్ కొత్తవాడ గోపాల స్వామి ప్రాంతంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుని నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండు ప్రభాకర్, జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు ఆడేపు రవీందర్, కో ఆర్డినేటర్ వోడ్నాల నరేందర్, మాజీ జడ్పీ ఛైర్మెన్ సాంబారి సమ్మారావు, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్, బాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ అలర్ట్‌తో జనాలు బెంబేలు..

వరంగల్ తూర్పులో గురువారం చరవాణిలకు పలుమార్లు అలర్ట్‌లు

నవతెలంగాణ - మట్టెవాడ

అన్ని మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల యూజర్లకు అత్యవసర సందేశాలు మాటిమాటికి రావడంతో గురువారం జనాలు బెంబేలెత్తిపోయారు.. గంటల వ్యవధిలోనే పలుమార్లు అత్యవసర సందేశాల సమాచారం అంటూ. హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో చరవాణి తెరపై మాటిమాటికి బీప్ శబ్దం చేసుకుంటూ సందేశం దర్శనం ఇస్తుంటే ఫోన్ ఎక్కడ పేలుపోతుందోనని ఓకింత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే ఇదంతా కేవలం అత్యవసర పరిస్థితులు వస్తే ప్రజలను అప్రమత్తం చేయడంలో భాగంగా భారత ప్రభుత్వం టెలి కమ్యూనికేషన్ సెల్యులార్ ద్వారా తీసుకున్న చర్య అని తెలిసుకున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ టెస్టింగ్ సిస్టంలో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని సర్వీస్ మొబైల్ యూజర్లకు నేషనల్ డిజాస్టర్ నిర్వాహణ అథారిటీ అమలు చేస్తున్న టెస్టింగ్ ఇండియా అని ఫ్లాష్ మెసేజ్‌ను పంపించి సిస్టం పనితీరును పరీక్షించుకుంది. అందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో పలుచరవాణి లకు ఇలాంటి మెసేజ్లే వచ్చాయి.



మతోన్మాద శక్తుల పెరుగుదలతో దేశంలో దాడులు

హనుమకొండ జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పలన్న

నవతెలంగాణ - మట్టెవాడ

బీజేపీ ప్రభుత్వం మతతత్వాన్ని రెచ్చగొడుతూ దేశంలో దాడులను ప్రోత్సహిస్తుందని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పలన్న అన్నారు. రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా రెండవ రోజు వరంగల్ జిల్లా రామ సురేందర్ భవన్లో గురువారం సీపీఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన శిక్షణను ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తోందన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మత గొడవలు సృష్టిస్తున్నారని, అక్రమంగా కేసులు పెట్టి విపక్షాల నేతలను తమ పార్టీలో చేర్చుకొని, ప్రతిపక్షాలు లేకుండా చేయాలని కుట్ర పన్నుతోందన్నారు. 140 కోట్ల మంది మోదీ వెంటే ఉంటే, ఢిల్లీ కార్పొరేషన్ పీఠం ఎందుకు నెలబెట్టుకోలేదని ప్రశ్నించారు. మతోన్మాదం, కార్పొరేట్ వ్యవస్థ కవలలుగా దేశాన్ని దోచుకుంటున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఉప్పలన్న ఉద్ఘాటించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన అవసరం మనందరిపైన ఉందని పార్టీ నాయకులను దిశనిర్దేశించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లించడంలో మోదీ సర్కారు విఫలం అయిందన్నారు. దేశంలో 20 కోట్ల మందికి రేషన్ అందిస్తున్నామని చెబుతున్న మోదీ, మిగతా వంద కోట్ల జనం సంగతి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమస్యలకు ప్రత్యామ్నాయ మార్గాలు అవసరమని, మోదీ ప్రభుత్వం దిగిపోతేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు, సీపీఎం శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ధార్మిక జోన్ కార్యాలయం

3 కోట్ల అంచనాతో నిర్మించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ జోన్ కార్యాలయం

వరంగల్ పాత సెంట్రల్ జైలు ఎదురుగా మంత్రులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన మంత్రి అల్లోల కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ - మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్లతో కలిసి దేవాదాయ, ధర్మాదాయ వరంగల్ జోన్ కార్యాలయానికి గురువారం పూజలు చేసి ప్రారంభించారు.కార్యాలయ భవనము ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రులు, శాసన సభ్యులు తదితరులందరికీ దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ డిప్యూటి కమీషనర్ టి. శ్రీకాంతారావు సహాయ కమీషనర్ ఆర్. సునీత పూలమాలు వేసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.

పండుగ వాతావరణంలో వినయ భాస్కర్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రులు మాట్లాడుతూ పాత సెంట్రల్ జైలుకి ఎదురుగా జిల్లా కలెక్టర్ కేటాయించిన 1074 చదరపు గజముల ప్రభుత్వ స్థలంలో ఈ భవన నిర్మాణం 4.5 కోట్ల వ్యయముతో ప్రజలకు అత్యంత సౌకర్యంగా, సుందరంగా ఈ భవన నిర్మాణం దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ డిప్యూటీ కమీషనర్ టి. శ్రీకాంతారావు, రామల సునీత వరంగల్ ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ కమీషనర్ ఎంతో శ్రద్ధతో పటిష్ఠంగా, సుందరంగా, ఈ కార్యాలయాన్ని వ్యక్తిగత శ్రద్ధతో అతి తక్కువ సమయంలో నిర్మాణం జరిపించారని అందుకు వారిని అభినందిస్తున్నానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఎర్పడ్డాక కె.సి.ఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం యొక్క ప్రతీ శాఖ తమ ప్రతిభను చాటుతూ ప్రజలకు మరింత దగ్గరవుతుందని అధికారులు కూడా సమయాన్నికూడా లెక్కజేయకుండా ఎక్కువగా శ్రమిస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివద్ధికి పాటుపడటం అభినందనీయమని తెలిపారు. ధూప దీప నైవేద్యాన్ని రూ 2,500ల నుండి రూ. 6,500లకు ఇటీవల రూ. 10,000లకు పెంచడమే కాకుండా అర్చకులకు ప్రభుత్వ ఖజానానుండి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వడం దేశం మొత్తంలో ఈ రాష్ట్రానికే చెల్లిందని మంత్రి తెలిపారు.


సభాధ్యక్షత వహించిన దాస్యం వినయభాస్కర్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ భద్రకాళీ ఆలయానికి 30 కోట్లు మాడవీధుల నిర్మాణం నిమిత్తం మంజూరు చేయడం జరిగిందని, సమాజంలో ఆధ్యాత్మిక భావన పెంపొంది శాంతి సామరస్యాలతో సమాజం వర్ధిల్లే విధంగా జరిపే కృషిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఇతోదికమైన తోడ్పాటును అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.



పంచాయితీ రాజ్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణాలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వల్మిడి, పాలకుర్తి, బమ్మెర మూడు పక్క పక్క గ్రామాలలో శ్రీమద్రామాయరణ కర్త ఆదికవి వాల్మీకి, తెలుగు సాహితీవేత్త పాల్కుర్కి సోమనాథుడు, శ్రీమదాంధ్రమహాభాగవతకర్త శ్రీ బమ్మెర పోతన జన్మించిన స్థానాలలో వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి ప్రఖ్యాత పర్యాటక క్షేత్రంగా దిద్దడంతోపాటు సుందరభవ్య రామాలయ నిర్మాణం కూడా జరుపబడిందని ప్రజలు ఈ క్షేత్రాలను దర్శిస్తూ స్వాంతన పొందడమే కాకుండా అధ్వితీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని ఇందుకు దేవాదాయ శాఖ వారి తోడ్పాటు చాలా అవసరమని తెలిపారు.

అనంతరం సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణా రాష్ట్రంలో మరుగున పడివున్న పుణ్యక్షేత్రాలను వెలికితీసి వందల కోట్లతో కె.సి.ఆర్ అభివృద్ధి జరుపడమేగాక దేశం మొత్తంలోలేని తీర్థాలు, క్షేత్రాలు, పౌరాణిక, చారిత్రక ప్రదేశాలను దేశ ప్రజలకు చాటుతూ తెలంగణాకు భారతదేశం నలుమూలల నుండి యాత్రికులు తెలంగాణాని సందర్శించే విధంగా పర్యాటక రంగాన్ని అబివృద్ధి పరచి సకల జనుల జీవన ప్రమాణస్థాయిని పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ తూర్పు ఎం.ఎల్.ఏ నన్నపునేని నరేందర్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.సుందర్ రాజ్ యాదవ్. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మీ సురేందర్, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్, వి. అనిల్కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్‌లోని వివిధ జిల్లాల సహాయ కమీషనర్లు, వివిధ ఆలయాల కార్య నిర్వహణాధికారులు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు ఎంతో మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ములుగులో బీఆర్ఎస్‌కు ఎదురీత..



సమన్వయం సాధ్యమేనా..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఎదురీత తప్పదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బీఆర్ఎస్ టికెట్‌నాశించి భంగపడ్డ నేతలు నేటికీ తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు ప్రహ్లాద్ నాయక్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని ప్రకటించడంతో ప్రహ్లాద్ బీజేపీలో చేరారు. ములుగు ప్రస్తుత ఎమ్మెల్యే, మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతక్క ఇప్పటికే నిత్యం ప్రజల్లో మమేకమవుతూ తిరుగుతున్నారు. కరోనా సమయంలో అత్యంత ధైర్యసాహసాలతో సీతక్క మారుమూల గూడాలకు వెళ్లి వారికి నిత్యావసర సరుకులందించడం జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ములుగులో బీఆర్ఎస్‌కు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు (ఎస్టీ) నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు సమస్యలెదురవుతున్నాయి. ములుగు జిల్లా పరిషత్ ఛైర్మన్ కుసుమ జగదీశ్ మృతి చెందాక, పార్టీకి పెద్ద దిక్కు లేకుండా పోయింది. అంతక్రితం మాజీ మంత్రి చందూలాల్ మృతి చెందడం, నియోజకవర్గ పార్టీ వ్యవహారాలను చక్కదిద్దడానికి నాడు శాసనమండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పార్టీ నాయకత్వం నియమించింది. ఈ క్రమంలో 'పల్లా' తీరును చందూలాల్ వర్గం తప్పుపట్టింది. ఈ క్రమంలో గత ఎన్నికల్లో చందూలాల్ ఓడిపోవడం, అనంతరం అనారోగ్య కారణాలతో ఆయన మృతిచెందడం జరిగింది. నాటి నుండి 'పల్లా' వ్యవహారశైలితో విసిగిపోయిన చందూలాల్ కుమారుడు ప్రహ్లాద్ పార్టీకి దూరంగా వుంటూ వచ్చారు. ఈ క్రమంలో 'పల్లా' కుసుమ జగదీశ్‌ను జడ్పీ ఛైర్మన్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా సైతం కుసుమ జగదీశ్‌ను పార్టీ నియమించింది. ఇటీవల జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్ అనారోగ్యంతో మృతిచెందడంతో పార్టీ పరిస్థితి గందరగోళంగా మారింది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీతక్క నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠంగా ఉంది.

సమన్వయం కరువు

ములుగు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను చందూలాల్ కుమారుడు అజ్మీరా ప్రహ్లాద్ నాయక్‌తోపాటు పోరిక గోవింద్‌నాయక్, డాక్టర్ అప్పయ్య, మంగపేటకు చెందిన పోదెం కృష్ణప్రసాద్, పాయం మాణేశ్వర్‌రావు తదితరులు ఆశించారు. తీరా జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్ ఆకస్మిక మరణంతో వైస్ ఛైర్‌పర్సన్‌గా వున్న బడే నాగజ్యోతిని ఛైర్‌పర్సన్‌గా చేశారు. ఇదే క్రమంలో సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని ప్రకటించారు. దీంతో అసంతృప్తికి గురైన ప్రహ్లాద్ ఇటీవలె బీఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరారు. ఇప్పటి వరకు పార్టీ టికెట్‌నాశించిన నేతలు ఇప్పటికి అసంతృప్తితో వున్న బయటపడడం లేదు. బడే నాగజ్యోతికి పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నేతల మధ్య సమన్వయం కుదర్చకపోతే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను ఎదుర్కొవడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

అధికారం వున్నా..

బిఆర్ఎస్ అధికారంలో వున్నా ములుగు నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిని తయారుచేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే సీతక్క నియోజకవర్గంలో బలమైన పునాదులను ఏర్పాటు చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో ఇప్పటికీ ఎమ్మెల్యే సీతక్కకు తిరుగులేదన్న వాదన బలంగా వినిపిస్తుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సీతక్క ములుగు క్యాంపు కార్యాలయంలోనే మకాం వేసి నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ క్యాడర్‌లో జోష్ నింపుతుంది. బీఆర్ఎస్ నేతలు పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతికి మద్దతుగా తిరుగలేకపోతున్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కీలక నేతల మధ్య సమన్వయం చేయడానికి పార్టీ దృష్టి సారించకపోవడంతో అనుభవం లేని బడే నాగజ్యోతి తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. పార్టీ శ్రేణులను ఆదరించే విషయంలో 'బడే'కు అనుభవం లేకపోవడం సమస్యాత్మకంగా మారింది. పార్టీ శ్రేణుల్లో 'బడే' వ్యవహారశైలి పట్ల అసంతృప్తి బయలుదేరింది. ఇదిలాగే కొనసాగితే ఎన్నికల నాటికి తీవ్ర అసంతృప్తిగా మారి పార్టీ అవకాశాలను తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం లేకపోలేదు.



జాతీయ అసంక్రమిత వ్యాధుల నిర్మూలనపై శిక్షణ

నవతెలంగాణ-మట్టెవాడ

దైనందిక జీవితంలో ప్రజలు శారీరక శ్రమ చేయకపోవడంతో పాటు మానసిక రుగ్మతలకు గురై షుగరు, బిపి, క్యాన్సర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కార్డియో వర్స్యులర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ రెడ్డి డాక్టర్ సత్యేంద్రనాథ్ వెల్లడించారు. జాతీయ అసంక్రమిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమం పైన(నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) జిల్లాలోని వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం ఎన్ సి డి ప్రోగ్రాం అధికార డాక్టర్ ఉమ శ్రీతో కలిసి డయాబెటిస్, రక్తపోటు, వివిధ రకాల క్యాన్సర్స్ నిర్ధారణ, చికిత్స ప్రోటోకాల్స్ పై జాతీయ ఎన్‌సిడి పోర్టల్ పైన శిక్షణ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, తగిన శారీరక శ్రమ లేకపోవడం వల్ల డయాబెటిస్, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయని అందువలన వీటిపై ప్రజలకు గ్రామస్థాయిలో హాస్పిటల్‌కి వచ్చినప్పుడు అవగాహన కలిగించాలని, వ్యాధి నిర్ధారణ, చికిత్సతో పాటు, చికిత్స కొనసాగించడం, ఫాలోఅప్ సేవలను సరియైన విధంగా అందించాలన్నారు. ఉచితంగా వ్యాధుల నిర్ధారణ, నెలనెలా ఉచిత మందుల పంపిణీ గురించి ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నందున డెంగ్యూ వ్యాధి లక్షణాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, డెంగ్యూ కేసు నిర్ధారణ అయినప్పుడు సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాలన్నారు. టెలి మానస్ కార్యక్రమం పై డాక్టర్ అనూష మాట్లాడుతూ మెంటల్ హెల్త్‌కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఫోను ద్వారా సంప్ర దించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, సిహెచ్‌ఓ విద్యాసాగర్, భగవాన్ రెడ్డి, ఎన్సిడి ట్రీట్మెంట్ సూపర్ వైసర్ క్రాంతి, రామ్ చందర్,డిడిఎం ప్రవీణ్, సోషల్ వర్కర్ నరేష్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



నవతెలంగాణ-వరంగల్

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తుందని ఎం పీ వద్దీరాజు రవిచంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లును త్వరలో వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన కొద్ది రోజుల్లోనే తమ నాయకులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మా నించడాన్ని,ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖలు కూడా రాయడాన్ని రవిచంద్ర ప్రస్తావించారు.ఈ మార్గాన్ని అనుసరిస్తూ వేగవంతంగా సర్వే నిర్వ హించి ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఛాంబర్ వజ్రోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఛాంబర్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవ వేడుకలకు హాజరుకావాలని గురువారం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మంత్రి, ఎమ్మెల్సీ, మేయర్, ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 30న జరుగుతున్న వజ్రోత్సవ ప్రారంభోత్సవ మరియు అక్టోబర్ 1న జరుగుతున్న వజ్రోత్సవ ముగింపు ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, బొల్లం సంపత్ కుమార్ లను కలిసి పూల బోకే అందించి, శాలువతో సత్కరించి ఉత్సవాలకు ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్ సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ కోశాధికారి అల్లే సంపత్ కార్యవర్గ సభ్యులు రాజేశ్వర రావు, గాజుల సుమన్, కంచ సంపత్, రాయిశెట్టి సత్యనారాయణ సలహాదారు వెల్ది చక్రధర్, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు సూర రమేష్ చింతలపల్లి వీరారావు, రాజేష్ డి కరాని పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్లకు భూమి పూజ చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని లేకాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గృహలక్ష్మి ఇండ్లకు గురువారం ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. ముగ్గు పోసి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణానికి చేపట్టిన భూమి పూజలో టిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ భూమి పూజలు నిర్వహించారు. శనిగరం గ్రామంలో గృహలక్ష్మి పథకంలో నిర్మిస్తున్న ఇండ్లకు ముగ్గుపోసి భూమి పూజలు నిర్వహించిన క్లస్టర్ ఇన్చార్జి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ, లింకపల్లి సర్పంచ్ మేకల లక్ష్మీ సాంబయ్య ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి పాక ప్రశాంత్, శనిగరం సర్పంచ్ దేగల మల్లికాంబ రమేష్ ఉపసర్పంచ్ బూర కృష్ణ గ్రామ పెద్దలు, గుమ్మడి వేణు పాల్గొన్నారు.

స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

కబ్జాకి గురైన స్థలాన్ని సర్వే చేయాలి

రోడ్డుపై ప్రజలు ధర్నా... వంటా వార్పు...

నవతెలంగాణ-ఖానాపురం

అనతికాలంగా వస్తున్న స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందని మండల కేంద్రంలోని ప్రజలు రోడ్డుపై ధర్నా వంట వార్పు చేశారు. గత 50 సంవత్సరాల నుండి హైవే 365 రోడ్డు పక్కన ఉన్న స్థలాన్ని మృతుల అంత్యక్రియలకు, వ్యర్థాలను డంపింగ్ చేయుటకు వాడుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయదారులు అంత్యక్రియలకు, వ్యర్థాలను డంపింగ్ చేయడంతో వాటి కళేబరాలు వ్యవసాయ భూమిలోకి చేరి వ్యవసాయదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గతవారం గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేశారు. వ్యవసాయదారుల ఫిర్యాదు అందుకున్న జిల్లా పంచాయతీ అధికారి బుధవారం మండల కేంద్రంలో పర్యటించి స్మశాన వాటికను పరిశీలించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మశాన వాటికను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. హైవే పక్కన ఉన్న స్మశాన వాటిక స్థలంలో మంగళవారం మద్యం షాప్ ఏర్పాటు చేయుటకు డోజర్ సహాయంతో శుభ్రం చేయించారు. సమాచారం అందుకున్న ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మశాన వాటికలో అన్ని సదుపాయాలు లేవని, గతం నుండి ప్రజలు అందుబాటులో ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు పక్కన స్థలాన్ని స్మశాన వాటికగా వాడుతున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఏర్పాటు చేయాలని రోడ్డుపై బైఠాయించారు. అనతి కాలం నుండి వస్తున్న స్మశాన వాటిక భూమి సుమారు 32 గుంటలు కబ్జాకు గురైందని సంబంధిత అధికారులు సర్వే చేసి అట్టి భూమిని స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. గ్రామపంచాయతీలో 5 జనాభా పైబడి ఉన్నందున రెండు స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కబ్జాకు గురైన స్థలాన్ని సర్వే చేయించి రెండో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని మోరాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు అధికారులు ఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు నచ్చజెప్పి కబ్జాయిన భూమిని సర్వే చేయించి స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని హామీయడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, కిషన్, తాసిల్దార్ కిరణ్ కుమార్, వార్డ్ మెంబర్లు ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.



బీసీల పట్ల బీజేపీ సర్కారు నిర్లక్ష్యం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ మేరు

నవతెలంగాణ- నెక్కొండ రూరల్



కేంద్రంలోని బీజేపీ సర్కారుచట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల ను కల్పిస్తూ పార్లమెంట్ లో పెట్టిన బిల్లును స్వాగతిస్తున్నామని, కానీ అందులో బిసి మహిళల వాటా ఎంతో తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిల పట్ల బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్‌లు ఇంకెప్పుడు అమలు చేస్తారని, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ మేరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అసంపూర్ణంగాఉందని, అందులో బిసి మహిళల ఊసే లేదని , అదేవిధంగా మహిళా బిల్లును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డి లిమిటేషన్, జనగణనలో కులాల వారిగా గణన సాకుతో 2029 కాదుగదా 2034 ఎన్నికల్లో కూడా మహిళ రిజర్వేషన్ బిల్లు అమలయ్యే జాడ కనబడటం లేదని పేర్కొన్నారు. మహిళ ఓట్లను ఎన్నికల్లో దండుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడగా అనిపిస్తోందని విమర్శించారు. కాబట్ట బిసి ల వాటా ను తేల్చుతూ,మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో కేవలం లోక్ సభలో భారతీయ మహిళలకు రిజర్వేషన్స్ ఇచ్చి, రాజ్య సభలో మాత్రం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి చట్ట సభల్లో బీసీ లందరికి సంబంధించిన రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ డిమాండ్ చేశారు.



ప్రభుత్వ భూములను రక్షించడంలో జాప్యం:

సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్తయ్య


నవతెలంగాణ - నెక్కొండ

ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ప్రభుత్వంతో పాటు అధికార యంత్రాంగం జాప్యం చేస్తూ విఫలమవుతుందని సీపీఎం పట్టణ కార్యదర్శి పలుసం ముత్తయ్య అన్నారు. నెక్కొండలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట మూడవరోజు గుడిసె వాసులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలను అమలుపరిచి ప్రభుత్వ భూములను రక్షించాలని గత రెండు నెలలుగా ఆందోళన చేపట్టిన ప్రభుత్వం, యంత్రాంగం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్యని ముత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని మోసం చేసి యదేచ్ఛగా రైతుబంధు పథకాన్ని పొందుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రాన్ని కూల్చివేసి అట్టి భూమిని సాగు చేసుకుని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న బొబ్బల యాదవ రెడ్డి పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిసెవాసులు కవిత, రాధ,సంతోష, సుభద్ర, గోలి ఉపేంద్ర, అనూష,యాకమ్మ, అశోకు, రామస్వామి, సోబ్యా యాకయ్య పాల్గొన్నారు.

రాబోయే రోజులు ముదిరాజులవే

మేప రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్

నవతెలంగాణ-మట్టెవాడ



రాబోయే రోజులలో ముదిరాజులు క్రియాశీలక పాత్రను పోషించనున్నారని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. నేపాల్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పెండెం మధుసూదన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నూతన కమిటీనీ షుగర్‌నగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్, గుండాల మదన్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. మెగా వరంగల్ జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడిగా కలకొండ అభినవ్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల కృష్ణ ముదిరాజ్‌లతో మిగతా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ వివిధ గ్రామాలు మండలాల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజులు ఐక్యతను చాటుకునేలా ఎన్నికల కమిటీకి రావడం శుభ పరిణామం అని ఇదే ఐక్యమత్యంతో రానున్న రోజులలో ఆర్థిక రాజకీయ వ్యాపారాల అభివృద్ధి సాధించుకుంటూ రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ముదిరాజ్ సోదరులను కోరారు.

రాష్ట్రంలోనే వరంగల్ అన్ని జిల్లాలకు ఆదర్శంగా ఉండేలా అందరూ కష్టపడి మేప బలోపేతం కోసం కష్టపడాలని అన్నారు. రాజ్యాధికారం కోసం ముదిరాజులు కలిసికట్టుగా ఉంటూ రాజకీయాలలో రాణిస్తూ ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని ముదిరాజుల బాధలను దూరం చేసుకోవాలని అన్నారు. తనను ఎన్నుకొన్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ధన్యవాదాలు తెలియజేసిన వరంగల్ జిల్లా అధ్యక్షులు కలకొండ అభినవ్ ముదిరాజ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషాన్ని కలిగించిందని నాపై నమ్మకం ఉంచిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి ముదిరాజులు ఎదుర్కొంటున్న రిజర్వేషన్ ముదిరాజ్ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ముదిరాజ్ సోదరులతో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పిట్టల రాజు, ఏకలక్ష్మి ముదిరాజ్, కీసరి సాంబరాజు సదానందం శ్రీకాంత్ సతీష్ సంయుక్త కార్యదర్శి సునీల్ ప్రభాకర్ సురేష్ సోషల్ మీడియా ఇన్చార్జి ముత్యంరాజు, సమన్వయ దండు చిరంజీవి, లతోపాటు మేప రాష్ట్ర కమిటీ సభ్యులు మొగిలి, వేణు మాధవ్, సింగారపు రామకష్ణ, రాజు తాళం, రవీందర్, ఎల్లేష్, బిక్షపతి, సాంబ రాజు ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పరిపాలనలోనే ఆలయాలకు పునర్వైభవం

దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలోనే ఆలయాలకు పూర్వ వైభవం దక్కిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లాకు వచ్చిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్‌తో తో కలిసి మొదట వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఈనెల 28కి వాయిదా



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరోమారు మతసామరస్యాన్ని చాటుకుంటూ మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ట్రై సిటీ ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి అధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. వినాయక నిమజ్జనంతో పాటు మిలాద్-ఉన్-నబీ పండుగ ఒకే రోజున రావడంతో హిందు, ముస్లింలు ఎలాంటి అసౌకర్యానికి గురి కావొద్దని మత సామరస్యాన్ని కాపాడం కోసం 27వ తేదిన నిర్వహించాల్సిన మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని 28వ తేదిన మధ్యాహ్నం నుండి నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్ గులాం అఫ్జల్ బియబాని (ఖుస్రుపాషా), మండిబజార్‌కు చెందిన జార్పాల్ల అబిదీన్, మట్టేవాడ, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, షూకూర్తో పాటు, తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలి

చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-కాజీపేట

పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్లాస్టిక్ వస్తువుల, వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట 63వ డివిజన్ పరిధి విష్ణుపురి లో కాకతీయ పట్టణ సమైక్య రిసోర్స్ సెంటర్ మెప్మా విభాగం ఆధ్వర్యంలో కాకతీయ స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ పదేండ్ల క్రితం ఒక ఆర్టికల్ వచ్చిందని గతంలో విజయవాడలో గుడిసెవాసుల కాలనీ మునిగిపోయిందని అన్నారు. ఎండాకాలంలో గుడిసెలు మునిగిపోవడం శోచనీయమన్నారు. నాలాల్లో ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోవడంతో నాళాలు తెగిపోయి రాత్రికి రాత్రి 40 గుడిసెలు మునిగిపోయాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అవసరానికి మించి ప్లాస్టిక్ ను వాడుతున్నామన్నారు. అక్టోబర్ 2 నుంచి ప్లాస్టిక్ నివారకు రోజుకో ప్రాంతంలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్జీవోస్ కాలనీ ఫేస్ టూ లో ప్లాస్టిక్‌ని బ్యాన్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, లైబ్రరీ చైర్మెన్ అజీజ్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంస్కృతీ,సాంప్రదాయాలకు ప్రతీక 'తీజ్'

వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ - శాయంపేట

గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ ఉత్సవాలు నిలుస్తాయని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో గురువారం గిరిజన యువతులు నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆమె పాల్గొని యువతులతో కలిసి నత్యాలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ... అనాదిగా వస్తున్న ఆచారాలను, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ భూక్య రమేష్, ఉప సర్పంచ్ మాలోత్ వస్రమ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లౌడ్య రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రెడ్యానాయక్, లింగ్యా నాయక్, యువ నాయకులు దేవ్ సింగ్ పాల్గొన్నారు.



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి రాంరెడ్డి

నవతెలంగాణ-కమలాపూర్

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి రాంరెడ్డి అన్నారు. గురువారం కమలాపూర్ లోని మహాత్మా జ్యోతి భాపులే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి (అండర్-17) గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి సంజీవ్‌తో కలిసి ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఒలింపిక్ కాగడాను వెలిగించి జాతీయస్థాయి క్రీడాకారులు కాగడాతో పరుగుగెత్తారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాంరెడ్డి మాట్లాడారు. ఓటమి, గెలుపును సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. సీఐ సంజీవ్ మాట్లాడుతూ తన చిన్న నాటు జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఇరువురు అధికారులు క్రీడాకారులతో వాలీబాల్ ఆట ఆడారు. సుమారు 600మంది క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య, ఎంజేపీ గురుకులాల జిల్లా కన్వీనర్ సరిత, ప్రిన్సిపాల్స్ ప్రపుల్లా దేవి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, లక్ష్మయ్య వైస్ ప్రిన్సిపల్ విజయ్ కుమార్, పీఈటీలు నాగరాజు, వెంకటేష్, కిషోర్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ - ఐనవోలు

ఎఫ్ఎస్సిఎస్ నందనం సొసైటీ మార్ట్ గేజ్ లోన్ లబ్ధిదారులకు రూ.41లక్షల విలువైన సొసైటీ చెక్కులను గురువారం సొసైటీ ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, సిఇఓ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ - ఐనవోలు

ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు, పదోన్నతులల్లో భాగంగా ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన ఎ.వెంకటేశ్వర్లుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐనవోలు మండల శాఖ బాధ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం కొండపర్తి హైస్కూల్ లో బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు రఘునందన్‌రావును, ఇన్ని రోజులు ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన పాకశ్రీ హర్షుడులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ తాళ్లపల్లి రమేష్ , టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, బహ్మచారి, మండల బాధ్యులు బి ఎన్ చార్యులు, విజయ భాస్కర్ రెడ్డి, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె @11వ రోజు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజు కొనసాగింది. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ కూడలి వద్ద రోడ్డుపై కూర్చొని అంగన్వాడీలు ధర్నా రాస్తారోకో చేపట్టారు. దీంతో హనుమకొండ సిద్దిపేట రోడ్డుపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. అనంతరం అంగన్‌వాడీలు మాట్లాడారు. తమను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. సీనియార్టీ ప్రకారం వేతనాల్లో వ్యత్యాసం ఉండాలన్నారు. బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని పనులు చేయించొద్దని అన్నారు. పీఆర్సీ ఏరియర్స్ సెలవులు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రెండు కిలోమీటర్లు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు కొనసాగించారు. సీపీఐ నాయకులు ఆదరి శ్రీనివాస్, మంచాల తిరుపతి, బీజేపీ



నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ తెలంగాణ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. నాయకులు జమున, శోభ లలిత, శోభారాణి, అన్నపూర్ణ, రాధ, రాధిక, సరోజన, అరుణ, లక్ష్మీ, రజిత, రాజేశ్వరి, నిర్మల, రాజమణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు .



డిమాండ్లు నెరవేర్చాలి : సీఐటీయూ

ఎల్కతుర్తి : అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్‌లను తక్షణమే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా నాయకుడు పుల్ల అశోక్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.26000, ఆయాలకు రూ.20 వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఉద్యోగులు నిరసన చేస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మెను ఉధతం చేస్తామని హెచ్చరించారు. మండల కన్వీనర్ వినవంక రమేష్ చారి, అంగన్వాడీ టీచర్లు కే రమాదేవి, శోభారాణి, కర్ణ, ఉమ, ప్రేమలత, కౌసల్య, శ్యామల, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని, 1969లో తోలి దశ పోరాటంలో కీలకపాత్ర పోషించి ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం త్యజించిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉపాధ్యక్షులు పాపని రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉక్కుమనిషి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన సేవలను కొనియాడారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్, బలబద్ర కిషోర్,కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్,వేణు,జాగిలపు శ్రవణ్ కుమార్, యూత్ కోశాధికారి అల్వాల రవి, కపిల్,కోటయ్య, సదానందం,కోటయ్య పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తణపాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో, బస్టాండ్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. చేనేత సొసైటీలు నెలకొల్పుటలో విశేష కషి చేశారని అన్నారు. ఈ నాయకులు వంగరి సాంబయ్య, చిందం రవి, బాసాని ప్రకాష్, సదాశివుడు, అశోక్, కుమారస్వామి, చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దాసరి సమ్మయ్య, దిడ్డి ప్రభాకర్, కార్మికులు పాల్గొన్నారు.



పరకాల : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని స్థానిక మొగులపల్లి క్రాస్ రోడ్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ,పట్టణ దళిత బందు కోఆర్డినేటర్ సోదా రామకష్ణ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి ఉద్యమాన్ని మరింత ఎత్తున లేపేందుకు కషిచేసిన మహానుభావులని అన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి ,స్థానిక కౌన్సిలర్లు, నాయకులు మడికొండ శీను, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాదె శంకరయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల నాయకులు పాసికంటి రమేష్, ఆకునూరి రమేష్, ముత్తిలింగం, మార్త ఆగయ్య, వంగరి రమేష్, పలు గ్రామాల పద్మశాలీలు పాల్గొన్నారు.

ఈ నెల 26న టీఎస్‌ఆర్టీసీ మహాధర్నా

నవతెలంగాణ - హన్మకొండ

టీఎస్ ఆర్టీసీని విలీనం చేసి గెజిట్ కూడా ఈనెల 14న విడుదల చేశారని, కానీ విలీనం ముందు ఉన్న సమస్యలు 2013 పే స్కేల్ ఏరియర్స్ 50శాతం బాండ్ డబ్బులు, 2017 పే స్కేల్, 2021 పేస్కేల్, డీఏ ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న ఆర్టీసీ జేఏసీ హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాను తలపెట్టింది. గురువారం హనుమకొండ బస్ స్టాండ్ ఆవరణలో సంబంధిత వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డి, జేఏసీ నాయకులు సీహెచ్ రామ్‌చందర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీకే స్వామి, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు టి ఎల్లయ్య ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి, వివిధ డిపోల నాయకులు పి.కష్ణమూర్తి, బి.మురళీధర్, యుగంధర్, మహేందర్ పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు, చీరలు పంపిణీ



నవతెలంగాణ - నడికూడ

పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో కుట్టు మిషన్ల శిక్షణ తీసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు, చీరలను గ్రామ సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ధర్మారెడ్డికి మహిళలు, సర్పంచ్‌లు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఊర రవీందర్రావు, బొట్ల సంధ్యా రవి, మేకల రమేష్, ఎంపీటీసీలు మేకల సతీష్, అప్పం చేరాలు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురుశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - ఐనవోలు

మండలం లోని నందనం గ్రామం నుండి వివిధ పార్టీల నుండి 70 మందికి పైగా కాంగ్రెస్స్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం ఐనవోలు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి - రవీందర్ రావు, కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలి, మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మజ్జిగ జైపాల్, మండల రైతు బందు కన్వీనర్ సమ్మయ్య, వైస్ ఎంపీపీ మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ బాబు,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అధికార ప్రతినిధి రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమురయ్య, యూత్ అధ్యక్షులు నరేష్, బీసీ సెల్ అధ్యక్షులు బాస్కర్, ప్రచార కార్యదర్శి కోమలత, సర్పంచులు మంజుల - యాదగిరి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధ్వర్యంలో రుద్రమ దేవి స్టీల్ బ్యాంక్ ప్రారంభం కార్యమం గురువారం జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తో పాటు 55వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు (శీను)యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో వారి సమక్షంలో చేరారు. 55వ డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు డివిజన్ సెక్రెటరీగా పనిచేసిన పెండ్యాల వీనస్ రాజ్ - మహిళా మండల్ లో పనిచేసిన రేణికుంట్ల యశోద-రేణికుంట్ల సురేష్ -సంఘాల రాకేష్ సంఘాల సనత్ భరత్ నాగరాజు తదితరులను కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. డివిజన్ నేతలు రైతు బంధు జిల్లా సభ్యులు సంఘాల విక్టరీ బాబు ఎర్రగట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు అట్టికం రవీందర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్ -గ్రామ రైతు బంధు సమితికోఆర్డినేటర్ చింతల రమేష్, యూత్ నాయకులు గుంజ సాయి, డివిజన్ ఉపాధ్యక్షులు సంఘాల చిన్న రయికంటి సుధాకర్ పాల్గొన్నారు.



మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్ హౌజ్‌లో గురువారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ హన్మకొండ సర్కిల్, వివిధ అసోసియేషన్స్, సంఘాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ సౌజన్యంతో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తలసేమియ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి రెడ్ క్రాస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కొత్తగా నియమితులైన జేఎల్ఎంలు, ఏఈలు, సన్‌ఇంజనీర్లతోపాటు రక్తదాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని యూనియన్ సంఘాల, అసోసియేషన్ నాయకులు ప్రజా సేవకు ముందుకు రావడాన్ని అభినందించారు. రక్తదానం చేసిన 250 మందికి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తాన్ని ఇచ్చి పిల్లల



జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రతి 3 నెలలకోసారి రక్తదానం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హెచ్ఆర్డీ, పి అండ్ఎంఎం బి వెంకటేశ్వర రావు, డైరెక్టర్ ఐపిసి, ఆర్ఎసిపి గణపతి, డైరెక్టర్ కమర్షియల్ పి.సంధ్యారాణి, డైరెక్టర్(ఆపరేషన్, ప్రాజెక్ట్స్ పి.మోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి డైరెక్టర్(ఫైనాన్స్) వి తిరుపతిరెడ్డి, సీజీఎంలు సదర్ లాల్, మధుసూదన్, మోహన్‌రావు, కిషన్, కెఎన్ గుట్ట, ఎస్సీలు వెంకటరమణ, వేణుమాదవ్, మధుసూదన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఇవి శ్రీనివాస్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

మాదిగల ద్రోహిగా బీజేపీ మిగిలిపోతుంది

జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ మెరుపు ధర్నా



నవతెలంగాణ-ఆత్మకూర్

కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించుకుంటే మాదిగల ద్రోహిగా బీజేపీ పార్టీ మిగిలిపోతుందని వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెస్పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి,ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొచ్చు తిరుపతి డిమాండ్ చేసారు. గురువారం మండలంలోని గూడెప్పాడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారి పై మెరుపు ధర్నా నిర్వహించారు. దీంతో వాహనాలు బారీగా నిలిచిపోవడంతో ఎస్సై ప్రసాద్ పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకొని నిరసన కారులను శాంతింపజేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జిల్లెల మురళీ మాదిగ,జిల్లా నాయకులు బండారి సురేందర్, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముక్కెర ముఖేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవింద్ రవికుమార్, పరిమళ పాల్,బుర్ర జైపాల్ పాల్గొన్నారు.

తాగిన మత్తులో గన్ ఫైర్ చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ -పరకాల

తాగిన మత్తులో గన్ ఫైర్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ వెంకటరత్నం గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో పట్టణానికి చెందిన సోమశుల నగేష్ తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి తాగిన మత్తులో అనుమతి పొందిన లైసెన్స్ తుపాకితో రెండు రౌండ్లు పేల్చాడు. విచారణ చేపట్టి సదరు వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న లైసెన్స్ తుపాకిని స్వాధీన పరుచుకొని, నిందితుడిని కోర్టుకు తరలించినట్లు సీఐట వెంకటరత్నం తెలిపారు.



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

నవతెలంగాణ -హనుమకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో బుధవారం శాయంపేటలోని లయన్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జర్నలిస్టు, టీచర్, ఫోటోగ్రాఫర్, ఇంజనీర్, ఎక్స్‌సర్వీస్ మెన్, మున్సిపాలిటీ వర్కర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ సర్వరాజుద్దీన్ సన్మాన కార్యక్రమానికి సహకారం అందించిన ఎస్ఆర్ ఇన్సిస్టూట్ చైర్మన్ వరదారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ సర్వరాజుద్దీన్, సెక్రటరీ వినోద్ ఆనంద్, ట్రెజరర్ రమేష్‌బాబు, పీడీజీ పోకల చందర్, ఆర్‌సీ సుభాష్, పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్‌లు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఏడిద భీమశంకర్‌కు లయబ్రహ్మ అవార్డు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నగరానికి చెందిన విద్యానారాయణ గవర్నమెంట్ కళాశాల సహాయ మదంగ లెక్చరర్‌గా పనిచేస్తున్న ఏడిద భీమశంకర్‌కు లయబ్రహ్మ అవార్డ్ దక్కింది. ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి 107వ జయంతి సందర్భంగా చెన్నై కళారంజని స్కూల్ ఆఫ్ మ్యూజిక్ వారు స్వర సామ్రాజ్యానికి స్వరాభిషేకం సామూహిక గాన సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఏడిద భీమశంకర్ ప్రతిభను గుర్తించి కళారంజని సంస్థ వ్యవస్థాపకులు జటా శ్రీనుబాబు లయబ్రహ్మ అవార్డుతోపాటు సన్మాన పత్రం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కు చెందిన 30 మంది గాయనీ, గాయకులకు కళాజ్యోతి అవార్డులను అందజేశారు.

పాడి రైతుకు విజయ డైరీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత చంద్రయ్య (పాడి రైతు) మరణించినందున విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం విజయ డైరీ జనగామ తరపున వారి కుటుంబానికి వైకుంఠ దామం ఖర్చుల కింద ఐదు వేల రూపాయల చెక్కును గురువారం అందించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ సూపర్వైజర్ నాగరాజు, చైర్మన్ మహ్మద్ గులాం రసూల్, వైస్ చైర్మన్ బజ్జూరి బిక్షపతి, డైరెక్టర్లు పడమటిరెడ్డి దుర్గరాజు, మరాఠి, స్వామి, మరాటి కొండయ్య, చింత జోజమ్మ, బిళ్ళ యాదవ రెడ్డి, చింత సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పురాతన దేవాలయాలను సందర్శించిన మహేష్

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలోని పాతూరులోని రంగనాయకుల గుడి, గంటల గుడిని, శిథిలావస్థలో ఉన్న గుళ్లను గురువారం గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్, స్తపతి తాల శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న గుడిలను పునరుద్ధరణ పనుల కోసం గ్రామపంచాయతీ నుండి గ్రామ సర్పంచ్ బల్లె వెంకట నరసింహారావు, కార్యదర్శి రాజేశ్వర్ నుండి అనుమతి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న గుడిలను త్వరలో పునరుద్ధరణ పనులు చేపడతామని తెలిపారు. గత వందల సంవత్సరాల నిర్మించిన గుడిలను భక్తులు ఉపయోగించుకునేలా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగరావు, పొన్నాల నాగరాజు, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రోజా, గోశాల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలన్నీ అద్భుత విజయాలే

కుల వృత్తులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
కాంగ్రెస్ హామీలతో ప్రజలు మోసపోవద్దు
మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలన్నీ అద్భుత విజయాలేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్లో అర్హులైన బీసీలకు బీసీ బంధు చెక్కులను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేని అంశాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకే బీసీ బంధును ప్రకటించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 290 మందికి బీసీ బంధు పథకంలో రెండు కోట్ల 90 లక్షల నిధులను మంజూరు చేశామని, మరో 600 మందికి అందజేస్తామని, విడతలవారీగా అర్హులైన వారందరికీ అందజేస్తామని తెలిపారు. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలు కానీ పథకాలన్నింటినీ ప్రకటిస్తుందని, ప్రజలు ఎవరు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోవద్దని తెలిపారు. మహిళలను ఆదుకునేందుకు ఉచిత కుట్టు శిక్షణ అందించామని, కుట్టు శిక్షణలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ఈనెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎంపీపీలు జీనుగు అనిమిరెడ్డి, ఈదూరి రాజేశ్వరి, బస్వ సావిత్రి, తూర్పాటి చిన అంజయ్య జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, జెడ్పిటిసిలు పుస్కూరి శ్రీనివాసరావు, మంగళంపల్లి శ్రీనివాస్, రంగు కుమార్, పల్ల భార్గవి సుందర్రాంరెడ్డి, శ్రీరామ్ సుధీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్‌తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో గల గుడివాడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని వద్ద మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముద్దరబోయిన సంతోష్, రాపాక ఉదయ్, రేపాల అశోక్, కమ్మగాని శ్రావణ్,చారగొండ్ల శివ, కాటబత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



భావితరాలకు స్ఫూర్తిదాయకం : మంత్రి దయాకర్ రావు

స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు ఎనలేని సేవలనుఅందించారని, తొలి దశ, మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం లక్ష్మణ్ బాపూజీ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవి లెక్కచేయకుండా తృణ ప్రాయంగా పడేసిన గొప్ప మహనుభావుడు లక్ష్మణ్ బాపూజీ అని కొని ఆడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే తన ఊపిరిగా జీవించి చైతన్యాన్ని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మేడారం సుధాకర్, చిలుకమారి సోమేశ్వర్, పాలకుర్తి, కొడకండ్ల గ్రామాల సర్పంచులు వీరమనేని యాకాంతరావు, పసునూరి మధుసూదన్, జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, మండల పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చిలకమారి వెంకటేశ్వర్లు, చీదురాల మార్కండేయ్య , పద్మశాలి సంఘం నాయకులు కాటబత్తిని రమేష్, చక్రాల రఘు, పెనుగొండ వెంకటేశ్వర్లు, కామారపు సత్యం, రాపోలు రాంబాబు, చిదురాల సోమరత్నం, రాపోలు గట్టయ్య, వల్లాల గౌరయ్య, కోటబత్తిని సోమేశ్వర్,చిలుకమారి శ్రీధర్, మాచర్ల సత్యనారాయణ, పెనుగొండ సోమేశ్వర్, ఆనంద్, కుమార్, చిలుకమారి ఉపేందర్, ఎలగందుల శ్రీనివాస్, పొన్నాల వీరయ్య, చిలకమారి వాసు, రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలుగొద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలోని రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతు రుణ మాఫీ పొందే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని, రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా వారి ఖాతాల్లో రుణ మాఫీ డబ్బులు పడే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. కొంత మంది రైతుల అకౌంట్లలో డబ్బులు పడడం లేదని ఇబ్బందులు పడుతున్నారని, వారి సందేహాలను ఆయా క్లస్టర్ ఎ.ఈ.ఓ.లు నివృత్తి చేయాలని కోరారు. రైతులు రుణం తీసుకున్న బ్యాంకుల్లో రైతులకు అకౌంట్ ఉండి ఉంటే ఆ అకౌంట్‌లో డబ్బులు జయ చేస్తారని, ఆ అకౌంట్ మారినా, క్లోజ్ అయినా ప్రభుత్వమే ఆయా రైతులకు ఉన్న ఇతర అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులను జమ చేస్తోందని, ఒక వేళ రుణ మాఫీ అయిన రైతు చనిపోతే వారి అసలైన వారుసుల బ్యాంక్ మేనేజర్‌ను కలిసి సంబంధిత ధృవీకరణ పత్రాలను సమరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, బ్యాంక్ అధికారులు, ఎల్‌డిఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి, పాలకుర్తి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు గురువారం జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు బిఆర్ఎస్ మల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి మంత్రి ఎర్రబెల్లి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరామన్నారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తాళ్ళపల్లి సైదులు, గ్రామ పార్టీ కార్యదర్శి తాళ్ళ పల్లి యాకయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, అల్లాడి వెంకన్న, కోరిపెల్లి రాంరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఓటే మన వజ్రాయుధం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధమని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు జనగామ శంకర్ అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కుందారం ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని. ఓటును నోటుకు క్వార్టర్‌కు అమ్ముకోవద్దని స్వచ్ఛందంగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని గ్రామంలో తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు భానోత్ గణేష్, పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేకే రాజు, అనపర్తి స్వప్న, బెజ్జరి చందు, సల్ల మమత, చదిరి పద్మ, సల్ల చామంతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలలో పోషకాలు ఎక్కువ

నవతెలంగాణ-లింగాలఘనపురం

చిరు ధాన్యాలతోపాటు ఆకుకూరలు పోషకాలు ఎక్కువగా ఉన్నాయని డీడబ్ల్యూవో జయంతి, సీడీపీవో రమాదేవి అన్నారు. గురువారం మండలంలోని పోషణ మహా కార్యక్రమంలో భాగంగా నవాబుపేట్, మంథోనిగూడెం గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లలో కిశోరబాలిక కు రక్త హీనత నివారణ పిల్లల జీవన నైపుణ్యాల గురించి డీడబ్ల్యూవో జయంతి వివరించారు. నవాబుపేట్ అంగన్వాడీ సెంటర్స్ విజిట్ చేసి పని తీరు బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సత్యనారాయణ, హైస్కూల్ టీచర్ సరస్వతీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, హంసమ్మ, అంగన్వాడీ టీచర్స్, ప్రణయ్ హాజరయ్యారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని చిన్న రామంచర్ల గ్రామంలో పాము కాటు వల్ల మరణించిన రామగల్ల రాజారాం, అనారోగ్యంతో మరణించిన రామగళ్ళ ఎల్లయ్య, కుటుంబాలకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొల్లపల్లి రమాదేవి బాపు రెడ్డికి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, కంత్రి ఐలయ్య, బుర్రి సుధాకర్, కళ్లెపు నవీన్, కంత్రి యాదగిరి, రామగళ్ల ఎల్లయ్య, గంధ మల్ల ప్రశాంత్, కంత్రి నరసయ్య, రామగల్ల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిటి సంజీవని : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిటి అపర సంజీవని అని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. నియోజక వర్గ పరిధిలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన గడ్డం మాధవికి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 64వేల ఆర్థిక సాయం చెక్కును గురువారం తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, ఎంపిటిసి బెల్లపువెంకటస్వామి, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



కడియంని కలిసిన పద్మశాలీ సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-జఫర్‌గడ్



పద్మశాలి సంఘం ప్రతినిధులు, పద్మశాలీ కులస్తులు గురువారం ఎమ్మెల్సీ కడియం శ్రీవారిని హన్మకొండలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో పద్మశాలీ కులస్తులకు ప్రత్యేక భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కడియం శ్రీహరి దృష్టికి తీసుకువచ్చారు. పద్మశాలీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం కడియం శ్రీహరి పద్మశాలీ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించాలని, పద్మశాలీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం పద్మశాలీ సంఘం ప్రతినిధులు, కులస్తులు బైరి వెంకటేశ్వర్లు, ఈరబత్తిని అంజయ్య, మామిడాల మధు, బైరి లక్ష్మీ నారాయణ, కొంగ యాదగిరి, చిలుకమారి అశోక్, ఈరబత్తిని విజయ్ కుమార్, నాయకులు మాజీ జడ్పీటీసీ బానోత్ రాజేష్ నాయక్, జడ్పీటీసీ ఇల్లందు బేబీ శ్రీనివాస్, జాఫర్‌గఢ్ ఎంపీటీసీ1 జ్యోతి రజిత యాకయ్య, జఫరగఢ్ 4వార్డు సభ్యుడు కుక్కల సారంగం, తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకు కరువైన క్యాడర్..?!

నవతెలంగాణ-లింగాలఘనపురం

అసలు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాలేదు అయినా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ రాజయ్య ఆ పదవిలో ఎనిమిది మాసాలు కొనసాగనున్నారు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య గతంలో ఏగ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రారంభించినా తన కంటు ఓ ప్రత్యేకతను చాటుకునేవారు. ఆయా కార్యక్రమంలో ఆయాగ్రామాల పొలిమేర నుండి గ్రామంలోకి డోలు డప్పు పుల్లు, బానాలు, కోలటాల మధ్య నియోజకవర్గ మండల, జిల్లా, గ్రామ స్థాయి బీఆర్ఎస్ శ్రేణులు పోటీ పడి ఎమ్మెల్యే రాజయ్యకు స్వాగతం పలికేవారు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యగా ఇంకా ఎనమిది మాసాలు కొనసాగుతున్న ఆయన పరిధిలో నిధులు, విధులు ఉన్న ఎమ్మెల్యేకు నమ్మినబంటులగా ఉన్న మొదటి శ్రేణి బీఆర్ఎస్ నాయకులు అంతా రాజయ్యకు బై... బై... చేప్పి కడియం వర్గంలో చేరి అధినాయకుడి ఆశీస్సులు పొందాలని మొదటి బీఆర్ఎస్ ద్వితీయ, తృతీయ శ్రేణి కార్యకర్తలు కడియం మెప్పుకోసం వెంపర్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్యకు కుడి, ఎడమలుగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు అంతా కడియం శ్రీహరి వర్గంలో చేరి జై కొడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజయ్యతో పాటు ఆయన అనుచర వర్గం తీవ్రంగా కలత చెందుతున్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి పేరును మాత్రమే ప్రకటించారు. అసలు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాలేదు. ఈ క్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులే ప్రశ్నిస్తూ ఒకరిపై ఒకరు భౌతిక దాడులకు పాల్పడుతున్న తీరు మండలంలో చర్చ నీయాంశంగా మారింది.

ఓపీఎస్‌లను జెపీఎస్‌లో విలీనం చేయాలి

మంత్రి ఎర్రబెల్లికి వినతి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల అభివృద్ధి తో పాటు పల్లె ప్రగతి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్లో విలీనం చేయాలని అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ కోరారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలను జెపిఎస్‌లో విలీనం చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు యుగేందర్‌తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సమానంగా గ్రామాల అభివృద్ధిలో కేవలం 10600 వేతనంతో పనిచేస్తున్నామని తెలిపారు. చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జెపిఎస్‌లో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి ఎర్రబెల్లి ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు మహేందర్, అనిల్, రమేష్, సాంబరాజు, బయన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత లేగ దూల పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో శ్రీ యాకన్న గోశాల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర గోశాల గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఉచితంగా రైతులకు లేగ దూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గోవులను పూజించడం పెంచడం మంచి పరిణామం అన్నారు. గోవుల ద్వారా వచ్చే పెండను సేంద్రియ వ్యవసాయం చేస్తే తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ దిగుబడిన పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో యాకన్న గోశాల జనగామ అధ్యక్షుడు యాకన్న మం డల గోశాల అధ్యక్షులు రాముల నాయక్ రైతులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో రైతులు అమ్మడానికి తీసుకువచ్చిన ధాన్యం పెసర తదితర ఉత్పత్తులనువ్యవసాయ మార్కెట్ చైర్మన్‌తో కలిసి తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్దిలింగం మాట్లాడుతూ మార్కెట్లో ధాన్యం అమ్మడానికి తీసుకువస్తున్న రైతులకు నష్టం జరగకుండా వ్యాపారస్తులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూరైతులు ఆరుగాలం కష్టపడి పండించిన కత్తెర పంట వరి ధాన్యం వాతావరణ వర్షాభావ పరిస్థితిలరీత్యా రైతులు హార్వెస్ట్ చేసి ధాన్యం మార్కెట్లో అమ్ముకోవడం కోసం తీసుకొస్తున్నారన్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రకటించిన ఏ గ్రేడ్ రూ.2203లకు సాధారణ రకం రూ. 2183 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు నష్టం కలిగించే విధంగా కనిష్ట ధరలకు వ్యాపారస్తులు కొనుగోలు చేయకుండా మార్కెట్ అధికారులు చైర్మన్ మార్కెటింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, బారాస మండల అధ్యక్షులు బైరగోని యాదగిరి గౌడ్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్, హమాలి సంఘం అధ్యక్షులు గుండెల్లి రాజు, నాయకులు వీరస్వామి, మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతుల పట్ల బ్యాంకు అధికారుల దురుసు ప్రవర్తన మానాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశానికే వెన్నెముకలాంటి రైతన్నకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాల కోసం, రైతులుబ్యాంకులను సంప్రదిస్తే కొందరూ బ్యాంకు అధికారులు దురుసుగా ప్రవర్తిస్తూ, రైతుల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి పద్ధతులను మార్చుకుని సహకరించాలని తెలంగాణ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి నక్క యాకయ్య, సీపీఎం మండల జోన్ బాధ్యులు వడ్లకొండ సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో బరోడా బ్యాంక్ ఎదుట తెలంగాణ రైతు సంఘం నాయకులు, జాఫర్‌గడ్ రైతు సంఘం, రైతులు సంయుక్తంగా కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రైతులకు పంట రుణాలు ఖచ్చితంగా ఇవ్వాలని, రూ. లక్షలోపు పంట రుణాలను ఏకకాలంలో వడ్డీతో సహా మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెన్యువల్ పేరుతో పాత రుణాలను కొత్త రుణాలుగా మార్చే బుక్ అడ్జస్ట్మెంట్ విధానం ఆపాలని, బ్యాంకులో రైతుల లోన్ అకౌంట్లను ఎప్పటికప్పుడు బ్యాంక్ అధికారులు అప్డేట్ చేయాలని అన్నారు. కొంతమంది బ్యాంకు అధికారులు రైతులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని రైతుల బ్యాంకు పాస్ బుక్కులను చించి వేస్తున్నారని ఇటువంటి తప్పుడు పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించిఅప్పుల పాలవుతున్నారన్నారు. తద్వారా రైతుల ఆత్మహత్యలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. ఆర్బిఐ నిబంధనల ప్రకారం బ్యాంకులో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్ల నుండి 18% చిన్న, సన్న కారు రైతులకు పంట ఋణాలు ఇవ్వాలనే నిబంధనలున్నప్పటికీ బ్యాంకు అధికారులు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా నిబంధనలను అమలు చేస్తు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు కన్నబోయిన నాగయ్య, వేల్పుల పెద్ద రాములు, చిన్న రాములు, యాతం సమ్మయ్య, వడ్లకొండ రాజు, కొంతం అంజయ్య, ఎల్లయ్య, నర్సయ్య, దూడయ్య, బక్క పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



నష్కల్ రైతుల గోడు పట్టించుకునేదేవరు..?

ఆవాగు దాటాలంటేనే సాహసం చేయాల్సిందే
ఇద్దరూ మాజీ ముఖ్యమంత్రులున్నా పట్టించుకోరు..?
సుమారు 250మంది రైతుల ఆందోళన
స్వంతగా నిర్మించుకున్న తాత్కాలిక రోడ్డే గతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలోని ఆకేరు వాగుగుండా నిత్యం వరదనీరు ఎప్పటికీ ప్రవహిస్తూనే ఉంటుంది. దీంతో సమీపంలోని పంట పొలాలకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. గతంలో ఎన్నో మార్లు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని, ఓ బడా ప్రజాప్రతినిధిని ఇటీవల కలిసి వేడుకొనగా.. సీతమ్మకోసం రహదారి వేసినట్లుగా, సముద్రంలో నుంచి వేయాలా అని ఎద్దేవా చేసినట్లు మాట్లాడారని ఆగ్రామ రైతులు వాపోయారు. మనిషి మునిగేటంతా నీటిలో నడిచి వెళ్ళే దుస్థితి. ప్రస్తుతం దారి లేకుండా పోవడంతో సుమారు 2వందల 50మంది రైతులు సుమారు 6వందల ఎకరాల భూములు కల్గి ఉన్నారు. వారి పొలాలకు వెళ్ళే దారి సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో వారే స్వంత డబ్బులతో చేయి, చేయి కలిపి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మట్టి రోడ్డు వేసుకున్నారు. అదికూడా తాత్కాలికమేనని ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే ఇక అంతే సంగతి అంటున్నారు. మట్టి రోడ్డు ఏర్పాటుకు మునుపు వాగులోంచి వెళ్లాలంటేనే సాహసం చేయాల్సిందేనని, మనిషి మునిగేటంతా నీటిలో నుండి పొలాలకు వెళుతూ అష్టకష్టాలు పడుతున్నామని, పలుమార్లు కొందరూ రైతులు ద్విచక్ర వాహనాలు, గేదెలు ఈ వాగు ప్రవాహానికి కోల్పోయామని, ఎగువ ప్రాంతంలో దురదృష్టవశాత్తూ మనిషి పడినా, శవాలు కూడా వాగులోంచి వెళ్తుంటాయని రైతులు గంటె ఉపేందర్, గుంజ రఘుపతి, యావగోని శ్రీనివాస్, కందరపు రాకేష్, పెంజార సాయి, చేగొండ శ్రీనివాస్, కంకటి రాజు, చేగొండ రాజ్ కుమార్, వడ్లకొండ నర్సయ్య, నాకరకంటి రాజు, చేగొండ శశికుమార్, రాకేష్, కొరివి కొమురమ్మ, చేగొండ కానుకమ్మ, వడ్లకొండ నర్సమ్మ గాదె పద్మ, చేగొండ కోమల, నక్క పూలమ్మ చెబుతున్నారు. పొలాలకు వెళ్లాలంటే సరైన దారిలేక వాగు దాటి వెళ్లాలంటేనే జంకుతున్నారు.



ఒకవేళ వరద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఉప్పుగల్, పాంనూర్, స్టేషన్‌ఘన్‌పూర్ మీదుగా చుట్టూ తిరిగి సుమారు 25 కిలోమీటర్ల మేర తిరిగి రావాల్సిన పరిస్థితి. పొలాలకు దారి చూపాలని, వంకకు వంతెన నిర్మించాలని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి విన్నవించినా స్పందించలేదన్నారు.

ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వంతెన సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ఎవరైతే తమ సమస్యను పరిష్కరిస్తారో వారికే తమ ఓటుతో, మద్దతు ఇస్తామని లేని పక్షంలో తమ ఓట్లు అడిగే హక్కు ఎంతటి నాయకులైన లేదని హెచ్చరించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలే

గంటే ఉపేందర్, గ్రామ రైతు



తనకున్న కొద్దిపాటి పంట పొలంలో వరిపంట నారు పోశాను. వరి నాటు వెద్దామంటే కూలీలను పిలిస్తే వాగు దాటి మేం రామని, ఎవ్వరూ కూడా కూలీ పనులకు రావడంలేదని ఎన్నో ఏండ్లుగా ఈ బాధను వ్యక్తం చేస్తున్న ఏ నాయకుడు వచ్చినా సమస్యను పక్కన పెడ్తున్నరని, కేవలం ఓట్ల అప్పుడే యాధికొస్తామాని ప్రశ్నించారు. ఇప్పటికైనా వంతెన సౌకర్యం కల్పించాలని కోరారు.

ఎరువులు తీసుకుపోవాలంటే నరకమే

కొరివి కొమురమ్మ, మహిళా రైతు



వంటపొలాల నిమిత్తం ఎరువులు, విత్తనాలు తీసుకుపోవాలంటే, ఇప్పుడున్న ఈ కాసింత గతుకుల మట్టి రోడ్డుపై తామంతా నరకం చూస్తున్నామని, అయ్యా.. ఓట్ల అప్పుడే గుర్తుకొచ్చే మాపై ఈ సమయంలోనైనా గుర్తించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

మాజీ ఉపముఖ్యమంత్రులున్నా దండగే

గుంజ రఘుపతి, స్థానిక నాయకులు



నియోజక వర్గం అభివృద్ధి చెందిందని పాలకులు అంటున్నారు. ప్రధానంగా డిగ్రీ కళాశాల లేదు. లెదర్ పార్కు ఉపాధి హామీ విస్మరించారు. తమ గ్రామంలో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఎన్నో మార్లు కోరినా ఇక్కడున్న ఇద్దరూ మాజీ ఉప ముఖ్యమంత్రులు ఉన్నా దండగే..పట్టించుకోవడం లేదు. తమ సమస్యను పరిష్కరించకపోతే రైతుల ఆగ్రహం తప్పదు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం అందించాలి : ఎస్ఐ

నవతెలంగాణ-కొత్తగూడ



గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనిపించినా, అనుమానిత వ్యక్తులు సంచరించినా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నగేష్ అన్నారు. సెప్టెంబర్ 21 నుండి 27 వరకు మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్నందున గురువారం కొత్తగూడ పోలీసుల ఆధ్వర్యంలో మండలానికి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనదారుల వివరాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు వాహనాలలో ప్రయాణించకుండా గుర్తించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు అనుమానితులకు లిఫ్ట్ ఇవ్వవద్దన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

మధ్యాహ్న భోజనం బిల్లు వెంటనే చెల్లించాలి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణగంటి మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నెలల తరబడి కోడిగుడ్ల బిల్లులు వంట బిల్లులు, వేతనాలు ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయని కారణంగా మధ్యాహ్న భోజన కార్మికులు నరక యాతనలు అనుభవిస్తున్నారని అన్నారు. గత ఐదు నెలల గుడ్ల బిల్లులు, మూడు నెలల వంట బిల్లులు, మూడు నెలల వేతనాలు ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు. వంట బిల్లుల సమస్యలపై అనేక ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేయకపోతే సమ్మెకి కార్మికులు వెళ్ళవలసి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్నం భోజనం పెండింగ్ బిల్లులు మొత్తం వంట కార్మికులకు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మభ్య పెట్టే మాటలు మాని... మా మొర ఆలకించండి...

అంగన్వాడీ సమస్యలపై మంత్రి సత్యవతి ఇంటి ముందు ధర్నా
పెద్ద ఎత్తున కదిలి వచ్చిన అంగన్వాడీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ సమస్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ మభ్యపెట్టే ప్రకటనలను మానుకోవాలని కోరుతూ అంగన్వాడి హెల్పర్స్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటిముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, బి.అజయ్, జిల్లా కార్యదర్శిలు ఉపేందర్, వేషపల్లి నవీన్, జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కార్యదర్శులు స్నేహ బిందు, ఎల్లారీశ్వరిలు మాట్లాడుతూ మంత్రి సత్యవతి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా కాకుండా మభ్య పెట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఇది వారికి తగదని అన్నారు. సమ్మె చేస్తున్న సంఘాల నాయకులను పిలిపించి మాట్లాడకుండా సమ్మెలో లేని సంఘాలతో మాట్లాడి సమస్య పరిష్కారం అయిందని చెప్పడం శోచనీయమని వారు తెలిపారు. మంత్రి ఇప్పటికైనా చర్చలు జరిపి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని వారు సూచించారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని, వారి న్యాయ పరమైన పోరాటానికి ప్రజా మద్దతు వస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల



మంది అంగన్వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐసీడీఎస్ లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్ల, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు వారికి పెరిగిపోతున్నాయన్నారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్ళితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జీ. వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేల ఒత్తిడి చేయడం సరికాదనీ అన్నారు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు: చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సమ్మె ప్రారంభమై 11 రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మెలో లేని సంఘాలను పిలిచి మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం చర్చలు జరిపారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల బ్రతుకులతో ఆడుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు లాంటి ముఖ్యమైన డిమాండ్లు లేవన్నారు. అంగన్వాడీల రిటర్మెంట్ వయసు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు టీచర్‌కు రూ.20000, ఆయాలకు రూ.10,000 నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.

ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, కందునూరి శ్రీనివాస్, దుండు వీరన్న, పోతుగంటి మల్లయ్య, దాసరి మల్లేష్, బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజ, తిరుపతమ్మ, స్వరూప,చిత్రా లక్ష్మీనరసమ్మ, మరియా, ఎల్లమ్మ, బానోతు లలిత, సౌమ్య, స్వరూప, మంగా జ్యోతి, రఫియా, శైలజ, రజియా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీమా ప్రతీ కుటుంబానికి అవసరం

ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నరసింహ రాములు

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్

జీవిత బీమా ప్రతీ ఒక్కరికి, ప్రతి కుటుంబానికి అవసరమని తొర్రూరు జీవిత బీమా శాటిలైట్ ఆఫీస్ మేనేజర్ హెచ్ నరసింహ రాములు అన్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన వంగ బిక్షం లక్ష రూపాయల పాలసీ చేశారని, దురదృష్టవశాత్తు బిక్షం మృతి చెందగా అతని కుమారుడు వంగా యాకన్నకు గురువారం 1,79,500 రూపాయలను అకౌంటుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతీ కుటుంబ యజమానితో పాటు అందరూ కుటుంబ సభ్యులకు జీవిత బీమా ఉండాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఎల్ఐసి ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ సివిఎన్ సుబ్రమణ్యం, ఏజెంట్ శీలం లింగన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు చిన్నగూడూరు హైస్కూల్ 9 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 22, 23, 24 తేదీల్లో హైదరాబాదులోని కర్తలు యోగ స్పిరిచువల్ సెంటర్ నందు రాష్ట్ర స్థాయి యోగ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు జయచంద్ర, శ్యాం కుమార్, దేవేందర్, సందీప్ 17 సంవత్సరాల విభాగంలో, 14 సంవత్సరాల విభాగంలో గౌతమ్ కుమార్, నాగరాజు, జయంత్, గిరీష, గౌతమిలు ఎంపికయ్యారు. ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలుని ప్రధానోపాధ్యాయులురెహమాన్,ఉపాధ్యాయబృందం అభినందించారు.

యోగ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు సీతారాంపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక విద్యార్థిని పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. గురువారం సీతారాంపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యోగాసన పోటీలు మానసిక ఒత్తిడి నివారణకు, శారీరక ఆరోగ్యం కోసం జిల్లా స్థాయిలో ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్‌లో ఆగస్టు 8న నిర్వహించినట్లు తెలిపారు. సీతారాంపురం ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి బి.హరికుమార్ ప్రథమ స్థానం విజేతగా నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలు పిరమిడ్ స్పిరిచువల్ సెంటర్, ఖద్దల్, హైదరాబాద్ నందు 22,23,24 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఇందిరా, శౌరి, మెరిశీల, వెంకన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని అభినందించి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ఆశీర్వదించారు.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ప్రతీ ఇంటికి ఐదు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి అడవుల శాతాన్ని పెంచి భావి భారత పౌరులకు ఆరోగ్యమైన సమాజాన్ని అందించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నారాయణ, కారోబారి సత్య హరి, శ్రీను, యాకూబ్, భాష గ్రామస్తులు పాల్గొన్నారు.

శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గృహ హింస, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అమ్మకాలు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఉమామహేశ్వర్ మాట్లాడుతూ స్త్రీల పై జరుగుతున్న అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్యవివాహాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-తొర్రూరు

స్థానిక కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాధికారి రామారావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులను తెలుగు పద్యాలు, కవి పరిచయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులను సిపిటి పరీక్షలు జరుగుతున్నాయా అని, అనంతరం సిపిటి రికార్డులు పరిశీలించారు. వెనుకబడిన యూనిట్లకు గాను గెస్ట్ టీచర్లను ఏర్పాటుచేసి బోధన సాగించాలన్నారు. పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని శైలజ, పెద్దవంగర ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పిఈటి నీలమ్మ, జీవన నైపుణ్యాల డిఆర్పి శ్రీదేవి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మనపల్లి విద్యార్థినికి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొమ్మనపల్లిలో నాలుగవ తరగతి చదువుతున్న గుగులోతు ప్రత్యూష అనే విద్యార్థినికి కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య తెలిపారు. ఈ మధ్య జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో హకీంపేటలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్లో సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యూషను వారి తల్లి దండ్రులు మోహన్ రజితలను గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామస్తులతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యాకయ్య మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాల నుండి వైశాలి శ్రీలత గీతాంజలి కూడా స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందినట్లు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈ అమ్మాయి కూడా బాగా రాణిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కారోబార్ బికు బిచ్చు, వీరు భాగ్యలక్ష్మి, జ్యోతి, శాంతి, రజిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెళ్లి భరత్ కుమార్ రెడ్డి మామా ముత్తిరెడ్డి జగన్నాథ రెడ్డి ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శంకర్ నాయక్ గురువారం పరామర్శించారు. ఇటీవల కురవి మండలం మోదులగూడెం గ్రామంలో మృతి చెందారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, తదితరులు ఉన్నారు.

అన్నదానం మహాదానం

ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలోని 14వ వార్డు టీచర్స్ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక కార్యక్రమానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనుమాండ్ల నవీన్ రెడ్డిలతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, మనం చేసే ఈ అన్నదానం ఎదుటి వారి ఆకలి తీరుస్తుందని అన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ గ్రామ కమిటీలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మదనాపురం, గుండెంగ,తేజావత్ రాంసింగ్ తండ, రాజన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలు గురువారం ఎన్నిక జరిగింది. మదనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీగ్రామ అధ్యక్షుడు లింగాల యాదవ రెడ్డి ఉపాధ్యక్షుడుబోడ వాల్య, బోడ మోహన్,ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుబోడ బిక్షపతి, గుండెంగ గ్రామ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోడ బాలు, ఉపాధ్యక్షుడు బాదావత్ ఈర్య, ప్రధాన కార్యదర్శి దామోదర్, యువజన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు, తేజావత్ రాంసింగ్, తండ గ్రామ కమిట అధ్యక్షుడు బోడ బోజి, ఉపాధ్యక్షుడు భూక్య బిచ్చా, ప్రధాన కార్యదర్శి భూక్య పంతు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య రాంచందర్, రాజన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్యామల శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గద్దల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గట్టి రవిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ ప్రెసిడెంట్ ఎండి రసూల్, గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, ఎలమందల శ్రీను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బంధు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు మండలంలోని వెల్లికట్టే గ్రామానికి చెందిన లబ్దిదారులు శ్రీపాద వంశీకృష్ణ గండికోట రాజబాబు భూపతి పద్మ గొల్లపల్లి మంగమ్మలకు నాలుగు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ తొర్రూరు ఎంపీఓ ఎండి గౌస్ గ్రామ ముఖ్యులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కోమండ్ల దామోదర్ రావు, తక్కల్లపల్లి దేవేందర్ రావు, భూపతి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీలోని వినోబాబు నగర్ గ్రామానికి చెందిన కొండమీది మల్లయ్య(60) చెరువులో గేదెలు మలుపుకొని రావడానికి వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన పోగుల కృష్ణ వద్ద గేదెల కాపరిగా గత కొంత కాలంగా జీతం కుదుర్చుకుని పనిచేస్తున్నాడని, రోజు మాదిరిగానే బుధవారం గేదెలను తోలుకొని మేపడం కోసం వెళ్లి గేదెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని తోలుకొచ్చే ప్రయత్నం చేస్తుండగా చెరువులో దామర తీగ చుట్టుకుని బయటకు రాలేక మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ ఉపేందర్ బుధవారం ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని నలుగురు గజ ఈతగాళ్ల సహాయంతో చెరువు మొత్తం గాలించారని, సమయం చీకటి పడటంతో మృత దేహం లభ్యం కాకపోవడంతో గురువారం మృతదేహం నీటి పై తేలడంతో గ్రామస్తుల సహాయంతో మృతదేహన్ని చెరువులో నుంచి బయటకు తీసీ పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

త్రాగునీటి కొరత తీర్చాలని అందోళన

నాలుగు రోజుల నుండి నిలిచిన నీటి సరఫరా
సీపీఎం, ఐద్వా అధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన

నవతెలంగాణ-గార్ల



గత నాలుగు రోజుల నుండి పట్టణ ప్రజలు త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు, సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వా మండల అధ్యక్షురాలు అలవాల సత్యవతిలు మండిపడ్డారు. గార్ల పట్టణ ప్రజలకు గత నాలుగు రోజుల నుండి త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నారని నీటి సమస్యలను పరిష్కరించాలని గురువారం స్థానిక దంపకం బజార్‌లో బయ్యారం ప్రధాన రోడ్డు పై బైటాయించి ఖాళీ బిందెలతో మహిళలు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి నీటి కొరత వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ప్రాంతంలో కనీసం బావులు, బోర్లు కూడా లేకపోవడం వలన త్రాగునీటి ప్రత్యామ్నాయం లేకపోవడం వలన పట్టణ ప్రజలు త్రాగునీటి కోసం కటకట లాడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పాటు నీటి కొరత ఉన్నప్పటికి సంబంధిత అధికారులు, సర్పంచ్ ముందస్తు చర్యలు చేపట్టకపోవడం ప్రజల నీటి కోరత పట్ల అధికారులకు, స్థానిక సర్పంచ్‌కు ఉన్న చిత్తశుద్దిని తెలియజేస్తుందని మండిపడ్డారు. తక్షణమే యుద్ద ప్రాతిపదిక మీద ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేసి ప్రజల దాహర్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. మహిళల అందోళతో సుమారు గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అధికారులతో పోలీసులు చరవాణిలో మాట్లాడి అందోళనకారులకు సర్ది చెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ అందోళనలో నాయకులు ఎ.సత్యవతి, ఎస్. పవన్ కుమార్, ఎస్ కె. బాజీ, మహిళలు బి.లక్ష్మీ ఆర్.హైమావతి, కె.సత్తెమ్మ పూలమ్మ సమ్మయ్య భాగ్య లక్ష్మీ, రాజ్యలక్ష్మి తదితర మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ పాకనాటి సునిల్ రెడ్డి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సునిల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జాతీయ పార్టీ అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ఇంకా ప్రజలను మోసపూరిత ప్రకటనలతో తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై శ్రద్ధలేని కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయాక అవి గుర్తొచ్చాయా...? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసపూరిత పార్టీగా గుర్తించే ప్రజలు దాన్ని పక్కకు పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ మాత్రమే దిక్కని, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ముందుకు పోతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై ఎవరు ఎన్ని విమర్శలు చేసిన పట్టించుకునే స్థితిలో ప్రజల లేరని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెద్దవంగర ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, కేలిరెడ్డి సోమనసింహారెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, జలగం శేఖర్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, శివరాత్రి సోమనర్సు, నాయకులు గరిగంటి నవీన్, నరసింహ, శ్రీనివాస్, నరసింహ స్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్

మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు మేకల కుమార్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టిన విజయభేరి సభలో కాంగ్రెస్ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలపైన, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం మంత్రి అవహేళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గతోతు రవి నాయక్, కందటి అచ్చి రెడ్డి, మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఎస్సీ సెల్ నాయకులు ధర్మారావు మహేందర్, కొండం ఉపేందర్, చర్లపల్లెం ఉప్ప సర్పంచ్ ధర్మారావు శ్రీనివాస్, రాహుల్ గాంధీ యువ సేన పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాయపల్లి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు సొట్ల చరణ్, రావుల కిషన్ రెడ్డి, మునిగేటి గిరిధర్, సురేందర్ నాయక్, అమర్ సింగ్ , నరేష్,శ్రీధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు గృహలక్ష్మి మంజూరు చేయాలి : శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం వర్తింపచేయాలని. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో పేదలతో కలిసి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజా ప్రతినిధులకు మాత్రమే ఇల్లులు మంజూరు చేసుకోవడం దారుణం అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అధికారులు గ్రామంలో సర్వే చేసి నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టకార్ల యాకన్న, పిడుగు రాము, పెరుమాండ్ల ప్రదీప్ గౌడ్, సింగారపు రంగన్న, అక్కర మహేష్, కోల సోమయ్య, పొట్టకార్ల చంద్రయ్య, తెప్ప శ్రీకాంత్, తాళ్ల మునేష్, పిడుగు సాగర్, నిలిగొండ వీరేష్, యాకన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అందరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్

నవతెలంగాణ-గూడూరు



అటవీ సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని, వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని మహబూబాబాద్ కలెక్టర్ శశాంక, ఎస్పీ జి.చంద్రమోహన్, జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్ అన్నారు. గురువారం జిల్లాస్థాయి అటవీ శాఖ సంరక్షణ సమావేశం భీముని పాదం జలపాతం వద్ద జరిగింది. ఈ సమావేశానికి హాజరైన శశాంక మాట్లాడుతూ అడవుల సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ ముఖ్యమన్నారు. విధి నిర్వహణలో అటవీ శాఖ సిబ్బందిని ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లయితే తక్షణమే పోలీస్, రెవిన్యూ శాఖల అధికారుల సహాయం తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు భూ హక్కు పత్రాలు ఇచ్చిన తర్వాత మిగిలిన అటవీ భూములు అక్రమణకు గురికాకుండా ఎంజిఎన్ఆర్ఎస్ పథకం ద్వారా కందకాలు తీయించాలని ఆదేశించారు. అటవీ శాఖకు ఏ విధంగా సహకరించాలో రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలకు దిశా నిర్దేశం చేశారు. ఈ జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, డివిజనల్ శాఖ చంద్రశేఖర్, గూడూరు అటవీ శాఖ అధికారి సురేష్, వివిధ జిల్లా శాఖల అధికారులు, తహసిల్దార్‌లు,ఎంపీడీవోలు, అటవీశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని విచారించగా వారు మంచిర్యాల జిల్లాకు సంబంధించిన బండారి బ్రహ్మయ్య, నెల్లికుదురు మండలం పెరుమండ్ల విద్య సాగర్, అరకుల శ్రీనివాస్‌లు మావోయిస్ట్ పార్టీకి సంబంధించిన వారితో సత్సంబంధాలు కలిగి ఉండి వారు చెప్పిన మాటలు విని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి సంసిద్ధం అవుతున్న తరుణంలో వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిని తహసిల్దార్ ఎదుట హాజరు పర్చడం జరుగుతుందని, ఎవరైనా వ్యక్తులు మావోయిస్ట్ పార్టీకి సంబంధించిన వారితో సత్సంబంధాలు కలిగి ఉన్న, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి పై చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

11వరోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



నవతెలంగాణ-మల్హర్‌రావు

అంగన్‌వాడీలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 11వరోజు కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలోని తాడిచెర్ల, కొయ్యూర్ సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహసీల్దార్ కార్యాల యం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వెలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్ టీచర్‌కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, అరుణ, రమాదేవి, పద్మ, అన్నపూర్ణ, వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధం : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యా లయ సముదాయ భవనం పూర్తైందని, ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ అక్టోబర్ మొదటి వారంలో ఎప్పుడైనా రావచ్చని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భవనంను ఆయన సందర్శించి మాట్లాడారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన కార్యాలయాలను సిబ్బందికి తగ్గట్టు విశాలంగా ఉండేలా చూడాలని అన్నారు. ఫర్నీచర్ ఇతరత్రా సామగ్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. సామాన్య ప్రజల అవసరాల దృష్ట్యా జిల్లా కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని, జిల్లా అధికారులు తమకు కేటాయించిన కార్యాలయంలోకి మీ సామగ్రిని తరలించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు, గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతర-2024 విజయవంతం చేద్దాం

మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్

వనదేవతలకు ప్రత్యేక మొక్కులు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జాతర ఏర్పాట్లు, నిర్వహణపై సమీక్ష







నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ కుంభమేళాగా పిలవడే సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు ఘనంగా ఆదివాసి సంప్రదాయాల ప్రకారం నిర్వహించి విజయవంతం చేద్దామని దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవతలను దర్శించుకున్నారు. ఆయన ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆదివాసి గిరిజన సాంప్రదాయాల ప్రకారం వారికి ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే, సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం రూ.2.15 కోట్లతో దేవదాయ శాఖ అతిథి గృహాన్ని, రూ.1.06 కోట్లతో సముదాయ మండపం, రూ.94 లక్షలతో సారలమ్మ పూజా మందిరం, రూ.50 లక్షలతో జంపన్న పాఠశాల భవనం నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గెస్ట్ హౌస్ లో వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... రానున్న మహా జాతరకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అవాంతరాలు జరగకుండా సందర్శకులకు సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రూ.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. దసరా పండుగ తర్వాత ఈ జాతర పనులు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఈ రోజు రూ.13 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీవో అంకిత్, ములుగు ఎస్పి గౌస్ ఆలం, డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, ఎండోమెంట్ ఈవో రాజేం ద్రం, స్థానిక తహసిల్దార్ రవీందర్, స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, వివిధ 21 శాఖల అధికారులు, పూజారులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం పలిమెల మండలాలు ఎంపిక: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ -మహాముత్తారం

నీతి ఆయోగ్ బ్లాక్ లెవెల్ చింతన్ శివీర్ కార్యక్రమంలో జిల్లాలో ని మహాముత్తారం, పలిమెల మండలాలు ఎంపికైనట్టు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనకబడిన జిల్లాలు అభివృద్ధిలో పురోగతి సాదించేందుకు చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంతో జిల్లా పురోగతి సాధించిందని అన్నారు. ఇప్పుడు చింతన్ శివీర్ కార్యక్రమంలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ముందుగా మహా ముత్తారం,పలిమెల మండలాలను ఎంపిక చేసి మండలానికి 10మంది అధికారులను హైదరాబాద్‌కు ట్రైనింగ్‌కు పంపించామని అన్నారు. రరెండు మండలాలకు గాను 5 సెక్టార్‌లకు 5 టీమ్‌లను ఎంపిక చేశామన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సంస్థ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, సీపీఓ శామ్యూల్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీపీఓ ఆశాలత, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీఆర్డీఓ పురుషోత్తం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఎంపీడీఓ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



హరితహారం మొక్కల పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధి హరితహారం మొక్కలను గురువారం సర్పంచ్ రమాదేవి చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. మొక్కలను సంరక్షించే బాధ్యత గ్రామపంచాయతీలదేనని అన్నారు. మొక్కలను సంరక్షణకు వాచర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకుని వంద శాతం మొక్కలు సంరక్షించాలని సూచించారు. హరితహారం నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు ఎంపీడీవో రవీందర్‌ను అభినందించారు. మేడిగడ్డలక్ష్మీ బ్యారేజ్ వద్ద మొక్కలు నాటే ప్రదేశాన్ని పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, మండలపంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, అసిస్టెంట్ ఇంజినీర్ రవీందర్, టెక్నికల్ అసి స్టెంట్ మధుకర్, పంచాయతీ కార్యదర్శి మంజూరు నవాజుద్దీన్, ఫీల్డ్ అసి స్టెంట్ వనిత, మేట్లు, తదితరులు పాల్గొన్నారు.



రక్షణ అధికారుల బృందం తనిఖీలు

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసీ-త్రీ ప్రాజెక్ట్ రక్షణ పద్ధతులను గురువారం రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సాంబయ్య ఆర్ జి త్రీ ఏరియా ఏజీఎం ఎలీష, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రమణ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైట్ మోటార్ వెహికల్స్ ఇతర వాహనాల నిర్వహణ, ఉద్యోగుల రవాణా వాహనాల నిర్వహణ, తదితర అంశాలపై ఆరా తీశారు. లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్. వెంకటేశ్వరరావు ప్రాజెక్టులో ఉపయోగించే వాహనా గురించి వివరించారు. వాహనాలకు సంబంధించిన అనుమతి పత్రాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ విశ్వనాథం, ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్, మేనేజర్ శ్రీనివాస్, ఇంజినీర్, రమేష్ వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ ఎం సుదర్శన్, వీరయ్య ఎస్వీసీ ఇన్‌చార్జి యాదగిరి నాయుడు, గ్యారేజ్ ఇన్‌చార్జి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



'తపాలాశాఖ సేవలు వినిగించుకోవాలి'

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తపాలాశాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల సబ్ డివిజన్ ఏఎస్పీ చింతల రామ్మూర్తి కోరారు. గురువారం మండలకేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల తపాలాశాఖ ఆధ్వర్యంలో పోస్టాఫీస్ పథకాలపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తపాలా శాఖ పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందన్నారు. పోస్టాఫీస్ అందిస్తున్న ప్రమాద భీమా,పొదుపు పథకాలు,మహిళలకు అత్యధికంగా వడ్డీరేటు మహిళా సేవింగ్ సమ్మాన్,సుకన్య సమద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం, కిసాన్ వికాస్ పత్ర,టైం డిపాజిట్ తదితర పథకాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎం కృష్ణ, పరకాల మెయిల్ ఓవార్సీర్ జగదీష్, సంతోష్, బీపీఎం, ఏబీపీఎంలు పాల్గొన్నారు.



'అడవుల సంరక్షణకు పాటుపడాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

అడవుల సంరక్షణకు అటవీశాఖ అధికారులు పాటుపడాలని తెలంగాణ అటవీశాఖ వరంగల్ సీసీఏఫ్ ఆర్ఎం డొబ్రీల్ అన్నారు. గురువారం కొయ్యూర్ అటవీశాఖ రేంజ్ పరిధిలో జంగిడిపల్లి బిట్ పరిధిలోని బొగ్గులవాగు అటవీప్రాంతంలో రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టిన క్లాక్ టవర్‌ను అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. టవర్ నిర్మాణంతో భూపాలపల్లి, కొయ్యూర్, రుద్రారం, జంగిడిపల్లి బిట్ పరిధిలోని అడవుల రక్షణకు కవచంలా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ వినోద్‌కుమార్, కాళేశ్వరం జోన్ సీసీఏఫ్, భూపాలపల్లి డిఏఫ్ఓ జె వసంత, భూపాలపల్లి ఎఫ్‌డీఓ కృష్ణప్రసాద్, కొయ్యూర్ రేంజర్ కిరణ్ కుమార్, సెక్షన్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎస్సై



నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలని ఎస్సై జంగిలి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వాలీబాల్ క్రీడాకు ఎంపికైన విద్యార్థులకు మండలం లోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంకా హరి బాబూ క్రీడా దుస్తులు అందజేశారు. ఎస్సై రమేష్, ఎంఈఓ రఘుపతి స్థానిక సర్పంచ్ పూర్ణచంద్రరావుతో కలిసి దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించిన వారికి స్పోర్ట్స్ కోటాలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. క్రీడలు శారీరక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదా పడతాయని అన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మహేష్, రాజు కుమార్, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, రాజమౌళి, పీఈటీ సమ్మయ్య పాల్గొన్నారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో విష జ్వరంతోతో చిన్నారి మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కారుపాక ప్రసాద్, అనూష దంపతుల కూతురు మనస్విని(4)తో కలిసి అనూష రెండవసారి డెలివరీ కోసం తన స్వగ్రామమైన శాయంపేటకు వెళ్ళింది. రెండు రోజులుగా జ్వరం రావడంతో పరకాల ఆస్పత్రికి తీసుకెళ్లగా వారు ఎంజీఎంకు రెఫర్ చేశారు. ఎంజీఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

3 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్ లను బుధవారం రాత్రి గాంధీనగర్ వద్ద గణపురం ఎస్సై సాంబమూర్తి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యాజమానుల పై, డ్రైవర్ల పై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అవగాహన కలిగి ఉండాలి : ఎస్‌బీఐ మేనేజర్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బీఐ మేనేజర్ అజ్మీర భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరా స్యత అవగాహన సదస్సు ఆర్‌బీఐ(ఐడీఎస్) ఎన్‌జీఓ సౌజన్యంతో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్‌బీఐ మేనేజర్ హాజరై మాట్లాడారు. బ్యాంకింగ్ రంగంలో అనేక రకమైన సైబర్ క్రైమ్ జరుగు తున్నాయని అన్నారు. ఆర్థిక నేరాలు డిజిటల్ పేమెంట్‌ల ద్వారా జరుగు తున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అనం తరం కామర్స్ హెచ్ఓడీ చిన్న మాట్లాడుతూ.. దేశంలో బ్యాంకింగ్ రంగంలో అనేక రకాల ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని అన్నారు. అన్ని రకాల ప్రజలకు బ్యాంక్ కాతాలు ఉన్నాయని, విద్యార్థులు మెళకు వలు పాటించి వారి తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఉద్యోగ అవకాశాలు అనేకంగా ఉన్నాయని, వాటిపై దష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, డాక్టర్ ఎం. రవీందర్, ఐక్యూ కోఆర్డినేటర్ స్వామి, రమేష్ కుమార్, రేణుక, నవీన్, జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ చిట్యాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజా సేవే తన అంతిమ లక్ష్యం అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలం పరిధి జూకల్ గ్రామంలోని బీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ లో గండ్ర మోహన్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని సుమారు 2000 మంది యువత పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని గండ్ర మోహన్ రెడ్డి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో యువత డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్టీవో ఆఫీస్‌కి వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టీవో ఆఫీస్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించామని అన్నారు. ఇటీవల ఢిల్లీలో సేవ పథకాన్ని జనరల్ సెక్రటరీ గండ్ర గౌతంరెడ్డి అందుకున్నారని అన్నారు. జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచుల మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు జంబుల తిరుపతి, రైతు సమ న్వయ సమితి అధ్యక్షులు మడికొండ రవీందర్రావు, మైపాల్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తవుటమ్ నవీన్, మాస్ రమేష్, సర్పంచులు పూర్ణ చందర్రావు మహేందర్, కర్రె మంజుల అశోక్ రెడ్డి, ఎంపీటీసీలు పద్మా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

ప్రభుత్వ దవాఖానాలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ఆసుపత్రులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిందని, రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసి దవాఖానాలోని రోగుల రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండల కేంద్రానికి 100 పడకల ఆస్పత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీ హబ్ ద్వారా చాలా రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ దవాఖానల పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని కోరారు. త్వరలో జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా సీహెచ్‌సీలో రోగులకు ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యుల కొరతను త్వరలో తీరుస్తామని హామీ ఇచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ జీడి తిరుపతి, వైద్యులు. వైద్య సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడంలో బీఆర్ఎస్ విఫలం

మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు



నవతెలంగాణ -కాటారం

సంక్షేమ పథకాలు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఏవీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభలో మొదటిసారి మహిళా బిల్లును ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. చట్టసభలో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం శుభ పరి మాణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. బీఆర్ఎస్ లాగా మోసపూరిత ప్రకటనలు చేసే పార్టీ కాంగ్రెస్ కాదని అన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో హామీలిచ్చి అధికారంలోకొచ్చిన నాలుగు నెలల్లోనే అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంతకాని సమ్మయ్య, సర్పంచులు బాసాని రఘువీర్, రఘురాం నాయక్, ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపీపీ రాజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం రామాలయాన్ని అభివృద్ధి చేయాలి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం లోని రామాలయాన్ని అభివృద్ధి చేయాలని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ మేడారం గ్రామంలో పర్యటిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఏటూరునాగారం రామాలయం కమిటీ చైర్మన్ మోడం రమేష్, అర్చకులు నాగేశ్వరరావు, ఆలయ డైరెక్టర్లు అలవాల శ్రీనివాస్ సదానందం, రామకృష్ణ, పెండ్యాల సంతోష్, బాల్య ప్రసాద్ తదితరులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి ధూపదీప నైవేధ్యాల అభివద్ధి కోసం ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి విషయాన్ని దేవదాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో నిర్ణయం తీసుకుంటానని మంత్రి హామీనిచ్చినట్టు వారు తెలిపారు.

పంతకాని రాజుకు హన్మకొండ లయన్స్ క్లబ్ పురస్కారం



నవతెలంగాణ-మహదేవపూర్

జాతీయ అవార్డు గ్రహీత, మహాదేవపూర్ ఫోటో గ్రాఫర్ పంతకాని రాజుకు మన్మకొండ లయన్స్ క్లబ్ పురస్కారం అందజేసింది. గురువారం హన్మకొండ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆయయను ఘనంగా సన్మానించి మెమెంటో, ప్రశంసా పత్రం అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సర్వరాజుద్దీన్, సెక్రటరీ ఆర్ వినోద్ ఆనంద్ చేతుల మీదుగా ఈ సత్కారం అందుకున్నారు. మారుమూల గ్రామంలో పేద కుటుంభంలో జన్మించిన పంతకాని రాజు జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టిస్తున్నారని వారు ప్రశంసించారు. ఫోటో గ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అవార్డుతో పాటు జాతీయ స్థాయిలో సాధించిన అవార్డులు, ఛాయా చిత్రాల విశేషాలను ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు వివరించారు. 2023 ఆగస్టు 15 న త్రివర్ణ పతాకం శీర్షిక పై తాను తీసిన ట్రైబల్ సెల్యూట్ ఛాయా చిత్రానికి ఈ అవార్డు లభించిందని, ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగష్టు 19 న విజయవాడ లో అధ్యక్షులు తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం అమితమైన ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. రెండు దశాబ్దాలుగా చేసిన కృషికి నేడు పురస్కారాలు అందుతున్నాయని అన్నారు.

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

గురువారం నుండి వారం రోజులపాటు మావోయిస్టులు వారోత్సవాలు జరుపుకోవాలని పిలుపునివ్వడంతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. గురువారం మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద భూపాలపల్లి జిల్లా ఎస్పీ కరుణాకర్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో, ముఖ్యంగా కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి మేడిగడ్డ బ్యారేజ్ వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిరతరం వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. పాటు అసాంఘిక శక్తులను, అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేపడుతున్నట్టు చెప్పారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ కిరణ్, మహాదేవపూర్, పలిమెల కాళేశ్వరం ఎస్సైలు రాజకుమార్, తమ్మప్‌రెడ్డి లక్ష్మణరావు, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

నేడు డీఎస్పీ ఆవిర్భావ సభ

నవతెలంగాణ-గణపురం

నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు కండే రవి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు మొదటి ఆవిర్భావ సభకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ వస్తున్నారని జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కండె రవి, మండల ప్రచార కమిటీ సభ్యులు కొగిల జితేందర్, కుర్రి స్వామి తెలిపారు. రాష్ట్రంలో 93శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజల కోసం పాటుపడే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు. సభకు గణపురం మండలవ్యాప్తంగా కార్యకర్తలు, అభిమానులు విద్యావంతులు , మేధావులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-గణపురం



బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం గుడివాడ లోని వినాయకుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారుజ సిరికొండ ప్రశాంత్‌తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, ఎంపీటీసీ మోటాపోతుల శివశంకర్ గౌడ్, ఎస్ఐ సాంబమూర్తి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తొమ్మిది రోజులపాటు ఈ వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరగాని కుమారస్వామి, కోల రవీందర్ మామిళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి గోవర్ధన్ సాయి, హర్షవర్ధన్, తాళ్లపల్లి ప్రశాంత్, పొడిసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు మండలంలో ప్రబలుతున్న జ్వరాలు ?

వాతావరణంలో మార్పులే కారణం
దోమలతో విజృంభిస్తున్న డెంగ్యూ
మండలంలో డెంగ్యూతో ఇద్దరు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మల్హర్‌రావు మండలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇంటింకి ఒకరు చొప్పున జ్వరాల బారిన పడుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరంతో ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. దోమల బెడదతో మండలంలోని తాడిచెర్లలో, ఎడ్లపల్లి, రుద్రారం, కొండంపేట, వళ్లెంకుంట, కుంభంపల్లి, మల్లారం,పెద్దతూండ్ల, ఆన్‌సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో మంచం పడుతున్నారు. డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి.ఇప్పటికే ఎడ్లపల్లిలో ఇటీవల పెనుగొండ అద్యశ్రీ, గురువారం కుంభంపల్లి లో ఏడాది బాలుడు తోటపల్లి స్టీవెన్ పాల్ చికిత్స పొందుతూ హైదరాబాద్ లోని నిలోఫర్ ఆసుపత్రిలో మృతిచెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.





రోజుకు వందకు పైగా ఓపీ...

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు వందకు పైగానే జ్వరాలతో ఓపీ' నమోదు అవుతున్నట్లు వైద్య సిబ్బంది చెబుతున్నారు. మండలంలో ఎడ్లపల్లి గ్రామంలో ముగ్గురికి డెంగ్యూ సోకగా ఒకరు మృతిచెందారు. కుంభంపల్లిలో ఒక్కరికి సోకగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. తాడిచెర్లలో ఒక్కరు డెంగ్యూతో ఆస్పత్రిలో చేరినట్టు ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు.

చికిత్స అందిస్తున్నాం

వ్యాధులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.తాడిచెర్ల ఆసుపత్రికి ఒపి సంఖ్య పెరుగుతోంది. రోజుకు 100 నుంచి 110 వరకు వస్తున్నారు.ఎక్కువగా వైరల్ జ్వరాలు నమోదు అవుతున్నాయి.జ్వరాలతో బాధపడేవారు ఇంటివద్ద ఉండి నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలి.

– రాజు, ప్రాథమిక వైద్యాధికారి

ఆరోగ్య శ్రీ డిజిటల్ హెల్త్ కార్డ్ శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ డిజిటల్ హెల్త్ కార్డు శిబిరం ప్రారంభించారు. సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డులో పేరు నమోదు చేయబడిన ప్రతి ఒక్కరూ ఆరోగ్య శ్రీ కార్డు కోసం ధరకాస్తు చేసుకోవచ్చని అన్నారు. సిఎస్ సి ఆన్ లైన్ సెంటర్లు, మీ సేవాలో ఆధార్ కార్డు కేవైసి చేసుకొని డిజిటల్ కార్డులు పొందొచ్చని అన్నారు. రేషన్ కార్డు,ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింకుడ్ మొబైల్ నెంబర్, పాస్ ఫోటోతో ఆన్ లైన్‌లో ధరకాస్తు చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు పరిధిని రూ.2లక్షల నుండి రూ.5లక్షలకు పెంపు నిర్ణయం హర్షణీయం అన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు సందీప్ కుమార్, చింతకుంట్ల రాం దాస్, కిష్టస్వామి, భారాస యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్,జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్

మహాదేవపూర్ మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ పక్షోత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం మహిళా శ్రమదానం నిర్వహించారు. సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొని మాట్లాడారు. రోడ్లకు ఇరువైపులా చెత్త చెదారం వ్యర్థాలను తొలగించామని చెప్పానరు. మహిళల భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామ పరిశుభ్రతలో మహిళల పాత్ర కీలకమని, పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దబ్బాకట్ల సుమన్ ఆరోపణలు సరికాదు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలో గిరిజన చట్టాలను నిరుగారుస్తున్నామని చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులకు వత్తాసుపలుకుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నట్లు ఎఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు దబ్బాకట్ల సుమన్ ఆరోపణలు చేయడం సరైంది కాదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు అన్నారు. గురువారం మండలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వాజేడు రెవెన్యూ సరిహద్దులోని సర్వే నెంబర్–11లో గిరిజన గిరిజనేతర పేదలు ఇంటి జాగా కోసం గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. పేద ప్రజల పోరాటాన్ని చూసి తట్టుకోలేక సుమన్ ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ గుడిసెలా పోరాటానికి వాజేడు మండల పరిధిలో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలు మాత్రమే వస్తున్నారని, వెంకటాపురం, ఏటూరునాగారం మండలాల వారు రావటం లేదన్నారు. మండలంలో ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. తమ పార్టీని గానీ తాము చేసే పోరాటాన్ని గానీ విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. సీపీఐ(ఎం) నాయకులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడ్డట్లు, చట్టాలకు విరుద్ధం గా ఎక్కడైనా భూమి ఆక్రమించినట్టు ఉంటే చూపించాలని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బచ్చల కష్ణబాబు,జెజ్జరీ దామోదర్,తోలేం ముత్తయ్య,బచ్చల సౌమ్య, కారం బులక్ష్మి, కుమారి, ఆదినారాయణ, తదితరలు పాల్గొన్నారు.

వట్టే జానయ్య యాదవ్‌కు రక్షణ కల్పించాలి

ఓబీసీ కమిషన్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

వట్టి బాణయ్య యాదవ్‌కు రక్షణ కల్పించాలని బారత యాదవ సమితి రాష్ట్ర(బివైఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ గురువారం ఢిల్లీలోని జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం ఆహిర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యాపేట ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ రాష్ట్ర మంత్రి జగదీశ్వర్ రెడ్డి బీసీ నాయకుడైన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక మంత్రి తన అనుచరులతో అక్రమంగా ఒకే రోజు వట్టే జానయ్య యాదవ్ పై 70 కేసులు వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వట్టే జానయ్య యాదవ్ అనుచరులను, బంధువులను పోలీస్ లు మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రోత్బలంతో పోలీస్‌లు వేధింపులకు గురిచేస్తున్నారని అనానరు. వట్టే జానయ్య యాదవ్ కు అతని కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : ఎమ్మెస్పీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల చిరకాల ఆకాంక్ష ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మెస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జి ఇరుగు పైడి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో 163 వ జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాలు మాదిగ విద్యార్థి సమాఖ్య ములుగు జిల్లా కన్వీనర్ పేరాల బలరాం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఇరుగుపైడి మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి తొమ్మిదినర సంవత్సరాలు కావస్తున్నా ఆ ఊసే ఎత్తట్లేదన్నారు. ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల ఇన్‌చార్జి తోకల రాంబాబు మాదిగ, తాడ్వాయి మండల ఇన్‌చార్జి ఎనగందుల మొగిలి మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దీపాక కష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పసుల సమ్మయ్య మాదిగ, తిక్క దుర్గారావు మాదిగ వేల్పుల సాంబయ్య మాదిగ, గడ్డం సారయ్య మాదిగ వంకాయల రంజిత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా సారథి అభియాన్ స్కాలర్‌షిప్ పొందనున్న ట్రక్ డ్రైవర్ల కుమార్తెలు

నవతెలంగాణ- వరంగల్

ఈ డ్రైవర్స్ దినోత్సవాన, మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్, ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు మహీంద్రా సారథి అభియాన్ ద్వారా స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేయనుంది. ప్రాజెక్ట్ మహీంద్రా సారథి అభియాన్ ఉన్నత విద్య కోసం వారి హక్కుకు మద్దతు ఇవ్వడం ద్వారా ఈ బాలికల జీవితాలను మార్చడానికి చిన్న సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమంకు మార్గదర్శకత్వం వహించిన మొదటి వాణిజ్య వాహన తయారీదారులలో ఒకటి మహీంద్రా మరియు ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000/- స్కాలర్‌షిప్‌తో పాటు వారి విజయానికి గుర్తింపుగా ధృవీకరణ పత్రంతో సత్కరిస్తుంది. 2014లో మహీంద్రా సారథి అభియాన్‌తో ప్రారంభించబడిన ట్రక్ డ్రైవర్ కమ్యూనిటీకి మహీంద్రా ట్రక్ మరియు బస్ డివిజన్ యొక్క కొనసాగుతున్న నిబద్ధతలో ఈ ప్రయత్నం మరొక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. భారతదేశంలోని 75o రవాణా కేంద్రాలలో రీచ్ అవుట్ ప్రోగ్రామ్ ద్వారా పారదర్శక మరియు స్వతంత్ర ప్రక్రియతో దీనిని నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 8928 మంది యువతులు తమ ఆశయాలను కొనసాగించేందుకు వీలుగా ఈ కార్యక్రమం ద్వారా పొందిన స్కాలర్‌షిప్‌లను పొందారు. ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ జలజ్ గుప్తా మాట్లాడుతూ, "కమర్షియల్ వెహికల్ ఎకోసిస్టమ్‌లో మహిళలకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది, డ్రైవర్ కమ్యూనిటీ జీవితాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఉంది. ఈ ప్రోగ్రామ్‌తో ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు పెద్ద కలలు కనే అవకాశాన్ని అందించడం, వారి కెరీర్ లక్ష్యాలను చేరుకోవడానికి వారికి అవసరమైన మద్దతును అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మా డ్రైవర్లు, భాగస్వాములు హృదయపూర్వకంగా స్వీకరించారు. యువతులు తమ కలలను సాధించుకునేలా చేయడంలో దాని ప్రభావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ స్కాలర్‌షిప్ కోసం ఎంపికైన ప్రతి అమ్మాయికి ఐఎన్ఆర్ 10,000 నేరుగా బ్యాంక్ కు బదిలీ చేయటం తో పాటుగా ఈ విజయానికి గుర్తింపుగా ఒక సర్టిఫికేట్ ద్వారా సత్కరించాలని కంపెనీ ప్రణాళిక చేసింది. మహీంద్రా ట్రక్ మరియు బస్ లీడర్‌షిప్ ఇండియా ఎంపిక చేసిన ప్రదేశాలలో ఫిబ్రవరి-మార్చి 24న మధ్య కాలంలో ఈ సన్మానం నిర్వహించనుంది, ఇందులో ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు 1100 స్కాలర్‌షిప్‌లు అందజేయబడతాయి.

అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో బాణాల లక్ష్మీ తోపాటు పలువురు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కొద్దిరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,వార్డు సభ్యులు బండి స్వామి,కుంట సది,మేనం సతీష్,నాయకులు కేశారపు చెంద్రయ్య, రావుల అంజయ్య, ఇందారపు ప్రభాకర్, దుర్గప్రసాద్, కాలువ నరేశ్, శివ కుమార్, జంజర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పనపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మలుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో ముప్పనపల్లి సహాయనిధి సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ జనగం సమ్మక్క, సర్పంచ్ చిదరి మౌనిక వివిధ గ్రామాల యువకులు, ప్రజాప్రతినిధులు, మీడియామిత్రులు, గ్రామపెద్దలతోపాటు 36 మంది ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎంపీపీ మౌనిక మాట్లాడుతూ... రక్తదానం చేసిన వారికీ కన్నాయిగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గిరిబాబు, డాక్టర్ అభినవ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్, ముప్పనపల్లి సహాయనిధి సభ్యులు అబ్బు సతీష్, చీదరి సుమన్, చిట్యం శ్రీను, జాడి రాంబాబు, కావిరి సంతోష్ వెంకటేష్, ఎండి షాయకు,వంగరి రాజు, తిప్పనపల్లి రమేష్, విజయ్,కిరణ్,రాజు, వెంకట్, సతీష్, మహేష్, సంతోష్, ప్రవీణ్, అరికిల్ల సంపత్, నామని రాజేష్, సమ్మెట రాజేష్, అచ్చ నరేష్, దేపాక రమేష్, రవి, బాలు, రామక్రిష్ణ, సుగ్గుల మహేష్, దాసరి నర్సింహారావు, పుల్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంక్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారం లోని మహిళ కమ్యూనిటీ భవనం లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రుద్రమదేవి స్టీల్ బ్యాంక్‌ని గురువారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జక్కుల రజిత శ్రీనివాస్, సిరంగి సునీల్,మెప్మా పీడి బద్రు నాయక్,మెప్మా అధికారులు రమేష్, రాజేశ్,డివిజన్ అధ్యక్షులు రవీందర్,మనింద్ర నాథ్,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్ మంత్రులు

మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ మంత్రులు కాంగ్రెస్ నాయకుల మాటలను వక్రీకరించి మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఈనెల 17న ఏఐసీసీ అధినేత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రకటించారన్నారు. దీంతో బీఆర్ఎస్ రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీలు బూటకమని వక్రీకరించడం తగదన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలకల రాయ కొమురు, మండల ప్రధానకార్యదర్శి గడ్డం కొమురయ్య, నాయకులు సర్వ శరత్, తీగల నాగరాజు, మోత్కూరి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ

నవతెలంగాణ- కాటారం



ఆధునిక హంగులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని కాటారం మండలం రేకులగూడెం సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వున్న షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కూడలిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ తో గ్రామానికి కొత్త కళ వస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచి ఆలోచనతో పాటు వ్యాపారులకు ఉపాధి మార్గాన్ని చూపించాలని ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపట్టి నట్టు స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గిరిజన సంస్కృతికి నిలువుటద్దం తీజ్ ఉత్సవాలు

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి

నవతెలంగాణ-మల్హర్‌రావు



గిరిజన సాంస్కృతికి సాంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు నిలువుటద్దమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డిలు అన్నారు గురువారం మండలంలోని అన్సాన్ పల్లి గ్రామంలోని లంబాడి గిరిజనుల ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివేక్ వెంకటస్వామి, చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరై గిరిజన మహిళలతో ఆడి పాడారు. అనంతరం వారు మాట్లాడారు. గిరిజన సాంప్రదాయాలతో పండుగను ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప అనుభూతి నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగేంధర్, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మంథిని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, జిల్లా మహిళా నాయకురాలు ఉడుముల విజయ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్,ప్రదాన కార్యదర్శులు గీట్ల శ్రీనివాస్ రెడ్డి, లావుడ్యా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి కడారి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగామ లక్ష్మీ రాజాం,గుర్రం సారయ్య బొడ్డు బాబు, ఇశ్రాం, శంకర్, బాణయ్య, సంపత్, రజినీకాంత్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జవ్వాజి తిరుపతి పరామర్శ

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన వృద్ధుడు ఏర లస్మయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి మండల నాయకులతో కలిసి పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పలిమేల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లిజవ్వాజి తిరుపతి గారితో పాటు,ఇతర సీనియర్ నాయకులు మోతె. గట్టయ్య,మడే. సత్యనారాయణ, కలుగూరి. దుర్గయ్య, మహిళా నాయకురాలు మేకల. రాజక్క,యూత్ నాయకులు ఎర్ని. సుధాకర్ , ఎండీ. రఫీక్ తదితర మహిళా నాయకులు, యూత్ నాయకులు, మతుని కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయా పున నిర్మాణాల కోసం బీజేపీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి రూ.50,000, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రూ.50,000 గురువారం విరాళంగా అందజేశారు. అనంతరం వివేక్ వెంకటస్వామి, చంద్రుపట్ల సునీల్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు కొట్టే శ్రీహరి, కొట్టే ప్రభాకర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మలక మోహన్ రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్, బొంతల రవి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ముకూనూర్ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన తిప్పనపల్లి కిష్టక్క అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ ఆలం సత్యం ఉప సర్పంచ్ పొడెం సుధాకర్ మాజి సర్పంచ్ ముత్తయ్య, పార్టీ నాయకులు సరెందర్ రాహుల్, రవీన్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

నేడు నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ సమావేశం : ఎంపీడీవో చల్ల ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్ సమావేశం ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ భవేష్ మిశ్రాతో పాటు రాష్ట్ర జిల్లా నుంచి అధికారులు వస్తారని వారికి మండల అభివృద్ధి పనులను విన్నవించుకోవాలని కోరారు. అదే విధంగా పలిమెల మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

దేవస్థానం చైర్మన్ పదవి యాదవులకే కేటాయించాలి

నవతెలంగాణ - ఐనవోలు

శ్రీ మల్లికార్జున దేవస్థానం చైర్మన్ పదవి యాదవులకే కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గీరబోయిన రాజయ్య యాదవ్ గురువారం కోరారు. రాష్ట్రంలో యాదవులు జనాభ 50 లక్షలు కలిగి ఉన్నారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గంలో 40 వేల పైచిలుకు యాదవులు ఉన్నారన్నారు. వారికి దేవస్థానం చైర్మన్ పదవి కేటాయించాలన్నారు. ఆయనవెంట రాష్ట్ర కౌన్సిల్ నంబర్ నక్క కొమురెల్లి యాదవ్, జిల్లా సహాయక కార్యదర్శి బైరబోయిన కోటేశ్వర్ యాదవ్, అధికార ప్రతినిధి దీనబోయిన రవి యాదవ్, గొర్ల కాపరి సొసైటీ వైస్ చైర్మన్ కావటి సారయ్య యాదవ్, మండల అధ్యక్షులు రాజారపు రాజు యాదవ్, జిఎంపిఎస్ కార్యదర్శి నలబెట్ట చిన్నరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి జన్న లవన్ యాదవ్, సంగె శ్రీనివాస్ యాదవ్,జక్కుల రాజకుమార్ యాదవ్, శివకుమార్ యాదవ్, గాజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులపై పట్టింపు ఏది ?

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇతర కులస్తులు దోభీ ఘాట్లు, సెలూన్లు నడుపుతూ ఉంటే, అసలైన కుల వృత్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, మండల రజక కుల పెద్ద చాపర్తి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని రజక, నాయి బ్రాహ్మణ కులవృత్తుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు పథకాన్ని తీసుకువచ్చి జీవనోపాధికి సహకారం అందిస్తున్న తరుణంలో, ఇతర కులస్తులు మా కులవృత్తులను ఎంచుకొని వత్తులకు మమ్మల్ని దూరం చేస్తూ మాపొట్ట కొడుతున్న ఇతర కులస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని ఇతర కులస్తులకు కేటాయించడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. మా కులవృత్తులపై ప్రభుత్వానికి పట్టింపే ఉంటే ఇతర కులస్తులకు ఇచ్చేటువంటి పథకాన్ని విరమించి తెలంగాణ రాష్ట్రంలోని రజక, నాయి బ్రాహ్మణ కుల వృత్తి దారుల సంక్షేమానికి నూతన పథకాలు ప్రకటించి వారి యొక్క జీవనోపాధి మెరుగుపడే విధంగా వారికి మంచి చేకూర్చే పథకాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎడ్ల మల్లయ్య, మర్రి రమేష్, ఎడ్ల కుమారస్వామి, మర్రి మధుకర్, పున్నం యాకయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవ పై అవగాహన ర్యాలీ

తడిపోడి చెత్త వేరు చేయాలి - సర్పంచ్ బండి సంతోష్ కుమార్

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం రావురూ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం సర్పంచ్ బండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్చతా హి సేవా కార్యక్రమం పై ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత, తడి పొడి చెత్త వేరు వేరుగా వేయాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో పరిశుభ్రత ఉండాలని అనవసరమైన పిచ్చి మొక్కలు లేకుండా తీసివేయాలని తెలిపారు. అలాగే ప్రజలు డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశం తో ఇటివల దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.స్థానిక మహిళలతో పిచ్చి మొక్కలు తొలిగించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్మిలాల్,గ్రామ పార్టీ అధ్యక్షులు నోముల రమేష్,పంచాయతీ కార్యదర్శి రాజు,వార్డు సభ్యులు,విఓ అధ్యక్షులు చీకటి యాకలక్ష్మి,ఆశ వర్కర్ బండి లావణ్య, మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నల్లబెల్లి

ఇటీవల బదిలీపై నల్లబెల్లి, నందిగామ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఏ.వసంత, ఏ.అనురాధను నల్లబెల్లి పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్వాగతం తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, గౌని చంద్ర శేఖర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్ రాజేశ్వరి, జిల్లా అసోసియేట్ అధ్యక్షడు చీరాల మల్లయ్య, జిల్లా కార్యదర్శి కే అశోక్, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ఇంచార్జీలు చీమల బిక్షపతి, దర్నోజు దేవేందర్ అన్నారు. సర్పంచ్ మాలోత్ ప్రమీల గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు సంక్షేమ పథకాల అమలు పై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గృహలక్ష్మీ పథకంలో భాగంగా మంజూరైన ఇండ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,ఎంపిటిసి సుభాషిని గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్,నాయకులు బాలు, విక్రమ్, సీనియర్ నాయకులు గుగులోతు శివ, మోహన్, బద్రు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మితో నెరవేరనున్న పేదింటి కల

నవతెలంగాణ - నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకంతో పేదింటి ప్రజల కల నెరవేరనుందని రెడ్లవాడ సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు అన్నారు. గ్రామంలో గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు గురువారం ముగ్గుపోసి పనులను సొసైటీ చైర్మన్ సంపత్ రావుతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడిదాస్ వేణుగోపాల్, టాగూరి కిషన్ కుమార్గా, స్కూల్ చైర్మన్ గర్దాస్ వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు మాలోపు వీరేందర్, మాలోతు రాజు, భూక్యా లక్పతి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్లకు భూమిపూజ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని జమాల్పురంలో ప్రభుత్వం చేపట్టిన గహలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు గురువారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొల్లూరి రవి, స్థానిక సర్పంచ్ పిడుగు రేణుక, ఐనవోలు దేవస్థాన కమిటీ డైరెక్టర్ బండి సాయిలు, మండలరైతువిభాగం అధ్యక్షులు వెంకట్రాజు, నాయకులు బాల్లే మల్లేశం, గోపాల్ రావు, జిల్లా అనిల్, నర్సయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రోల్లకల్లో సర్పంచ్ సంకినేని సరిత ఆధ్వర్యంలో గృహలక్ష్మి ఇండ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, స్థానికులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె యాకయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో మతిచెందగా గురువారం యువశక్తి యువజన సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 11,900/ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరమని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, యువశక్తి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మాచర్ల పరమేశ్వర్, గారె కుమారస్వామి, గారె వెంకన్న, అధ్యక్షుడు గారె బాబు, ప్రధాన కార్యదర్శి గారె సందీప్, ఉపాధ్యక్షులు గారె మధు, నరేష్, పెద్దలు కొమురయ్య, సంపత్, భాస్కర్, సభ్యులు బాబు, సుమన్, కిరణ్, దయాకర్, ప్రభాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ వర్ధంతి వేడుకలు





నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలను గురువారం కాశిబుగ్గ ఓసిటీ జంక్షన్ వద్ద అకెన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆకెన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన మంత్రి పదవినే త్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తన జీవితకాలమంతా తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తికి రాష్ట్ర ఆవిర్భావ అనంతరం సరైన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుసుమ సతీష్ పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ప్రతినిధులు సుంకనపల్లి శ్రీనివాస్, గంజి సాంబయ్య, రాచర్ల రాజు, బైరి మురళీకృష్ణ, మాటేటి అశోక్, ఆడెపు వెంకటేష్, కోమాకుల నాగరాజు, మార్గం ఎల్లయ్య, దీన్ దయాల్, చిన్నారావు, రాజనర్సు, సురేష్ పాల్గొన్నారు.

తొర్రూరు : మహోన్నతుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని మార్కండేయ చేనేత యువజన సంఘం అధ్యక్షుడు చిలుకమారి భాస్కర్ అన్నారు. మార్కండేయ చేనేత యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ఎల్వైఆర్ రోడ్డులో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చిలుకమారి భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాంతం అవిశ్రాంత పోరాటం సాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కందగట్ల సోమశేఖర్, కూరపాటి జగన్, వనం మోహన్, ప్రధాన కార్యదర్శి పారుపల్లి శ్రావణ్, కోశాధికారి ఆడెపు స్వామి, ప్రతినిధులు చిన్న సంతోష్, రాపోలు ప్రవీణ్, కోట సతీష్, మార్గం హరిప్రసాద్, సంజీవ, పూర్ణ చందర్, ఎనగందుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో తొలి మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి నాగన్న, పద్మశాలి పెద్దలు వెంకన్న, శ్రీనివాస్, వెంకన్న, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేమని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ మామిడాల సోమనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పండ్ల పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాలక్ష్మన్ బాపూజీ సేవలు మరువలేనివని, తొలి, మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం వారు పాటుపడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో ఇరబత్తినిఅంజయ్య, విజయ్, లక్షినారాయణ యాదగిరి సోమశేఖర్ ఉపేందర్ ప్రభాకర్, సతీష్, వెంకటేశ్వర్లు, అంజయ్య,అశోక్, సుధాకర్, పవన్, అంజయ్య, ప్రభాకర్,పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్

మహానగర పాలక సంస్థ వరంగల్ కార్యాలయం అవరణంలో మేకల దేవేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల జేఏసీ నామకరణం చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులు పుల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వక్కల రణాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల దేవేందర్, సుద్దాల కుమార్, కోశాదికారి నాగుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు లింగాల ప్రియక, నేరెళ్ల కుమారస్వామి, ఎర్ర అరుణ్,నేరెళ్ల అవినాష్, కొంగరా అరుణ్, బరిగేల మధుకర్, లంక దాసరి రామస్వామి, జి. కిరణ్, కార్యదర్శులు కే.అవినాష్, కొత్తపెళ్లి కుమార్, కే పైడయ్య, సంఘాల కిషన్, ఉసిల్ల ఆనంద్ రావు, పసునూరి సుజాత,ఎస్ శేఖర్, బి. గట్టయ్య,పి. శ్రీకాంత్, డబ్ల్యూ సత్యం, డి.సుమన్, కే. ప్రశాంత్, సిలువేరు శ్యాం,ఆర్గనైజర్స్ గడ్డం సునీల్, ఏ రమేష్, జి.సాంబయ్య, సెనిగరం ఉపేందర్, వట్టం నరేష్, డి.సుమన్, ఎం.శ్రావణ్, వి. సుమన్, సిలువేరు రవి, నాగెల్లి రాజు, బిజిలి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు ఎం. గట్టయ్య, వి.రమేష్, బి సంతోష్, కొత్తకొండ రవి, ఎండి. అజీమ్,రాకేష్, మేకల మోహన్, తదితర కార్మికులందరూ పాల్గొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన ముక్కెర లక్ష్మీబాయి గురువారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వీరితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నరెడ్ల సమ్మయ్య, సముద్రాల సాంబమూర్తి, నరెడ్ల సూరయ్య, నరెడ్ల చంద్రయ్య, చితకుంట్ల సత్తయ్య తదితరులు ఉన్నారు.

ప్రతిమ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం గురువారంతో ముగిసాయి. ఈశిబిరంలో 300మంది మున్సిపాలిటీ సిబ్బందికి వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ క్యాన్సర్ రాకముందే ఆవ్యాధి నిర్ధారణ మరియు పసిగట్టడం ఎలా అనే విషయాలను వివరించారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీ తప్పనిసరిగా మెమో గ్రాఫ్, ఫ్యాప్ స్మియర్, క్లినికల్ ఎగ్జామినేషన్ చేయించుకోవాలన్నారు. మగవారిలో ఓరల్ క్యాన్సర్, నోటి, గొంతు క్యాన్సర్, థైరాయిడ్ మరియు ప్రొస్టేట్ క్యాన్సర్ మొదలగు రకాల క్యాన్సర్ వ్యాధుల గురించి, వాటికి సంబంధించిన నివారణ మార్గాలు, శాస్త్ర చికిత్సల గురించి వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాహుల్ నారాయణ మద్ది, క్లినికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సుమిత్ర తిప్పని, డాక్టర్ అభినవ్ తాడూరి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రతిఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఏ బీ తండా సర్పంచ్ మాలోతు ప్రమీల గోపి నాయక్ తెలిపారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్రామరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్, నాయకులు భద్రు నాయక్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించాలి

మేచరాజు పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శాగంటి స్వామి

నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థిని విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో విద్యాబోధనలు చేస్తే విద్యాభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మేచరాజు పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం. శాగంటి స్వామి తెలిపారు. మండలంలోని కాచికల్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ బందం ఏర్పాటు చేసిటువంటి టెలివిజన్ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శాగంటి స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక పద్ధతులను ఉపయోగించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు త్వరగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంగా టెలివిజన్ ఏర్పాటు చేసినటువంటి ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి పద్ధతులు ముందుకు సాగుతారని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నంత లక్షలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దర్గా హుస్సేన్, అరుణ, రాకేష్ కుమార్ సంతోష్, సదానందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్



నవతెలంగాణ - మట్టెవాడ

ద్విచక్ర వాహనాలతో పాటు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను మట్టేవాడ పోలీసులు గురువారం అరెస్టు చేసి రెండు జతల కమ్మలు 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను ఏసిపి బోనాల కిషన్ తెలియజేశారు. మామునూరి ఉదయ్ కిరణ్, లావుడ్య దేవిలాల్,లు తాము దొంగిలించిన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వరంగల్ ఎంజీఎం కూడలిలో మట్టేవాడ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో పట్టుబడ్డారు.మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గురువారం ఉదయం చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా బైక్ పై వెళుతూ పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని ద్విచక్ర వాహనానికి సంబంధించిన వివరాలు పై ఆరా తీయగా వాహనాల దొంగతనాల సంగతి తెలిసింది. దొంగతనాల భాగంగా ఇరువురు నగరంలో ఇంటిముందు, దుకాణాల, వద్ద పార్కు చేసినటువంటి బైక్‌లను టార్గెట్ చేస్తూ ద్విచక్ర వాహనాలను సులువుగా దొంగలించేవారు. అదేవిధంగా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. నేను ఒప్పుకోవడం వల్ల నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసు విషయంలో దొంగలు పాత ద్విచక్ర వాహనాలను టార్గెట్గా చేసుకున్నట్లు తెలిసిందని ద్విచక్ర వాహనాలు పాతవి కావడంతో ఏ తాళం పెట్టిన స్టార్ట్ అవ్వడంతో వీరి పని సులువు అయినట్లుగా పోలీసులు గమనించారని ద్విచక్ర వాహనదారులు దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని బైకులకు పకడ్బందీగా చైన్ లాకులు ఉపయోగించుకోవాలని సూచించారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టవాడ సిఐ ఎన్ వెంకటేశ్వర్లను, ఎస్ఐలను పోలీసులను ఈ సందర్భంగా అభినందించారు.

పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరుగు అనిల్ ఎన్నిక



నవతెలంగాణ-నరసింహులపేట

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అనేక యువజన వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహుల పేటమండలంలోని బంజర గ్రామానికి చెందిన ఇరుగు అనిల్ ఎన్నికైనారు. సెప్టెంబర్ 20న కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్లో జరిగిన జిల్లా 8వ మహాసభలో ఇరుగు అనిల్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 13 మండలాల నుండి ఎంపిక చేసిన అభ్యర్థులు హాజరైన ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ప్రగతిశీల యువజన సంఘంలో సాధారణ కార్యకర్త స్థాయి నుండి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో యువజన సమస్యలపై ముఖ్యంగా అర్హులైన నిరుద్యోగులు అందరికీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, భోజన వసతి కల్పించాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించి వేలాది మందికి ఉపాధి కల్పించాలని, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని టీఎస్పీఎస్సీ దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన మెగా డీఎస్సీని కాకుండా మినీ డీఎస్సీని ప్రకటించటం నిరుద్యోగులను మోసం చేయడమేనని అనిల్ అన్నారు. దీనిపై నిరుద్యోగ యువతీ యువకులతో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేయనున్నామని అనిల్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నా ఎన్నికకు సహకరించిన ప్రతినిధులకు పెద్దలకు బాధ్యులకు అభినందనలు తెలియజేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని ఆయన గురువారం ప్రకటనలో తెలిపారు.

దొరల ఆధిపత్య పార్టీలను అంతం చేస్తాం

బిఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో దొరల అధిపత్య పార్టీలను అంతం చేసి బహుజనులకు రాజ్యాధికారం తెస్తామని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మహిళ కన్వీనర్ గుగులోత్ పార్వతి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ పార్వతి మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం తర, తరాలుగా దొరలు, వారి బినామీ పాలకులే పరిపాలనలో ఉంటున్నారని అధికారంలో పార్టీలు మారుతున్నాయే తప్ప దొరలు, దొరల బినామీ పాలకులు మారడంలేదని వారి అధిపత్యంలో బహుజనులు బంధీంపబడి ఎలాంటి అభివృద్ధి నోచుకోకుండ తీవ్ర వివక్షకు గురయ్యారని ఇక గడీల పాలనను బిఎస్పీ ఆధ్వర్యంలో బుస్తాపీతం చేస్తామన్నారు.

రైతులకు పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణి

నవతెలంగాణ - వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీలోని లక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన 1013 మంది రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్ పుట్ సబ్సిడీ) కింద మంజూరు అయిన 72 లక్షల 24 వేల రూపాయల చెక్కులను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని ఎకరాకు 10వేల రూపాయల నష్ట పరిహారాన్ని అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని కొనియాడారు. రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, సాగు నీరు అందిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, అగ్రికల్చర్ ఎడిఏ సురేష్, ఎంపిపి అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ అరుణ, ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, పాక్స్ ఛైర్మన్ రాజేశ్ కన్నా, మార్కెట్ చైర్మన్ స్వామీ రాయుడు, రైతు బందు కో ఆర్డినేటర్ మోహన్ రావు, వైస్ ఎంపిపి చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయాలని పాలకుల కుట్ర

నవతెలంగాణ-మరిపెడ

గత 45 ఏళ్లగా వెట్టిచాకిరి చేస్తున్న పాలకులు మమ్ములను పర్మినెంట్ చేయడం లేదని అంగన్వాడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది టీచర్లు, ఆయాలు,గా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన తరగతులకు చెందిన వారే ఎక్కువమంది ఈ ఉద్యోగంలో పనిచేస్తున్నారు, గత 45 ఏళ్ల క్రితం ఏర్పడిన ఐసిడిఎస్ కేంద్రాల కింద పనిచేస్తూ పేద పిల్లలకు సేవలందిస్తున్న వైనం నెలకొంది, ఎంత సేవ చేసినా "మేకతోక బెత్తెడే" అన్న చందముగా చాలీ చాలని వేతనాలు ఇస్తున్నారని పాలకులు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నాయని అంగన్వాడి ఉద్యోగుల నుండి విమర్శలు వస్తున్నాయి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్ కు లక్ష రూపాయలు, ఆయమ్మకు 50 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించి చేతులు దులుపుకున్నట్లు అంగన్వాడి ఉద్యోగులు ఆరోపించారు. నేటికీ వారికి ఉద్యోగ భద్రత, చట్టబద్ధత కల్పించకపోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలను కోల్పోతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 18న అంగన్వాడి ఉద్యోగ సంఘాలతో ఐసిడిఎస్ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో జాయింట్ సమావేశం నిర్వహించి అంగన్వాడి ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ కమిషనర్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్లను వారి ముందు ప్రస్తావించినట్లు వారు పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న కొన్నిసమస్యలపై నిర్దిష్టమైన హామీలతో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. సమస్యలు పరిష్కరించలేని ఎడల సమ్మెకు వెళుతున్నామని సంఘాల నేతలు ప్రకటించగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద వారికి కొన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది, కానీ కనీస వేతన చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా, పర్మినెంట్ జోలికి పోకుండా దానిని అమలుకు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాలు చాలా జాగ్రత్తగా తప్పించుకున్నట్లు ప్రభుత్వ తీరుపై అంగన్వాడి ఉద్యోగులు మండిపడుతున్నారు. మంత్రి ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు దిగినట్లు సంఘాల నాయకులు పేర్కొన్నారు.దీని తర్వాతనే సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఏఐటియుసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు ప్రభుత్వానికి తెలియజేస్తూ వారు ముందస్తుగానే సమ్మె నోటీస్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలు సుమారు 70 వేల మంది సమ్మెలో ఉండి ఆందోళన పోరాటంలో కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లాలో మరిపెడ ప్రాజెక్టు పరిధిలోని 250 అంగన్వాడి కేంద్రాల చెందిన 500 మంది అంగన్వాడి ఉద్యోగులు గత పది రోజులుగా రోజు వారి పోరాటంలో చురుకుగా పాల్గొంటున్నారు. మరిపెడలో సమ్మె ప్రారంభమైన మొదటిరోజు స్థానిక శాసనసభ్యులు రెడ్యానాయక్ సమ్మెకు సంఘీభావం ప్రకటించి వారి సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గత మూడు రోజుల తర్వాత ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన సందర్భంగా అంగన్వాడి కేంద్రాలపై ఐసిడిఎస్ అధికారుల దాడులు ఆపాలని తాళాలు పగలగొడుతున్నారని అంగన్వాడి ఉద్యోగులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా మండల అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయినా అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఎమ్మెల్యే మాటలను బేకేతర్ చేస్తూ మరిపెడ మండలంలోని మరిపెడ, అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, తదితరగ్రామాలతో పాటు, దంతాలపల్లి, తొర్రూర్, నరసింహులపేట, చిన్న గూడూర్ మండలంలో అంగన్వాడి కేంద్రాలపై అధికారులు దాడులు చేసి తాళాలు పగలగొడుతున్నారని అంగన్వాడి ఉద్యోగులు ఆరోపించారు. తాళాలు పగలగొట్టి సెంటర్లు తీసిన పిల్లలకు పౌష్టికాహారం అందించడం లేదని వారు ఆవేదన చెందారు. అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న ఐక్య ఉద్యమానికి ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుయుక్తులు పొందుతున్నట్లు సంఘాల లీడర్లుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలి...

జిల్లాఅధ్యక్షురాలు బెస్త సంపూర్ణ



అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని నెలకు26 వేల జీతం ఇవ్వాలని కోరారు. అంతేగాక ఉద్యోగ బెనిఫిట్స్ కింద టీచర్లకు 10 లక్షల రూపాయలు, ఆయమ్మలకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరింది, ఆరోగ్య భీమా. ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం దిగి రాకపోతే పోరాటం ఉధృతం చేస్తాం..

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న



గత 11 రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరపాలని వారి సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల ఇతర ప్రజా సంఘాల కార్మిక సంఘాల ద్వారా పోరాటాన్ని ఉధృతం చేసి హక్కులు సాధించుకునే అంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిఐటియు అండగా ఉంటుందని వీరన్న తెలిపారు.

గణేష్ ఉత్సవాల్లో వెల్లి విరిసిన మత సామరస్యం

సామరస్యం, సమన్వయం ఎండి యాకుబ్ పాషా-సోను

నవతెలంగాణ-ఇనుగుర్తి

కుల మతం అనే తేడా మా మధ్య లేదు, జాతి ,వర్ణ విభేదాలకు మా పట్టణంలో తాగు లేదు, మతసామరస్యానికి ఆదర్శం అని నిరూపించుకుడు. ఇనుగుర్తి గ్రామానికి చెందిన ముస్లిం. చవితి ఉత్సవాలను హిందూ, ముస్లింలు, సంయుక్తంగా నిర్వహించడమే కాకుండా జీవితమంతా శివ పూజలో హిందూ కార్యక్రమాల్లో కూడా కలిసే పాలుపంచుకుంటున్నారు.ముస్లిం కుటుంబంలో పుట్టి హిందూ దేవుళ్ళ అయినా శివుని భక్తురాలుగా మారి నిత్యం శివుని పూజిస్తూ శివశక్తిగా మారిన ఎండి యాకుబ్ పాషా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఎండి సైదులు, ఎండి మదర్ బి దంపతులకు జన్మించిన ఎండి యాకుబ్ పాషా బాల్యం నుండి శివుని పట్ల భక్తి భావం పెంచుకొని నిత్యం శివుని పూజిస్తూ శివశక్తిగా మారి తల్లిదండ్రులు పెట్టిన యాకూబ్ పాషా అనే పేరును మార్చుకొని తనకు నచ్చిన పేరు సోను అనే పేరుతో ఇనుగుర్తి మండల కేంద్రంలో లంబోదర యూత్ అసోసియేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురి మన్ననలు పొందుతూ నిత్యం శివుని పూజలు చేస్తూ శివశక్తిగా మారినారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రులు ఉత్సవాలు అన్నదానాలు చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా ఇనుగుర్తి మండల కేంద్రంలో వినాయక విగ్రహం ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారి వెంట ఎల్లప్పుడూ ఉంటున్న ఎండి జలీల్ పాషా, పాషా, ఎండి జునేద పాషా, కే సాయి, జె ప్రవీణ్, ఉండి నహీం పాషా, ఇంకా కమిటీ సభ్యులు కుటుంబీకులు భక్తులు కమిటీ సభ్యులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సింగారపు యాకయ్య మాతృమూర్తి లచ్చమ్మ భర్త ఐలయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు తుది శ్వాస విడిచారు. మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, పొనుగంటి డాక్టర్ సోమేశ్వరరావు, కుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కలువకొలను జనార్దన్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, వార్డు సభ్యులు మహంకాళి అశోక్, రైతుబంధు కోఆర్డినేటర్ లేగల కొమురారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఏజెన్సీ మండల అభివృద్ధిపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-గంగారం

అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా గంగారం ఏజెన్సీ మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని మహబూబాద్ జిల్లా కలెక్టర్ కే శశాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నీతి అయోగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ భారతదేశంలోని జిల్లాలు, మండలాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసే విధంగా ఏర్పాటుచేసిన నీతి అయోగ్‌కు మన మహబూబాద్ జిల్లా నుండి గంగారం మండలం ఎంపికవడం శుభ పరిణామం అని అన్నారు. మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి ప్రజలందరికీ సహకారంతో అభివృద్ధి సాధించి ముందు వరుసలో ఉండాలన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మనిషి ఆరోగ్యంగా ఉండాలని, అలా ఉంటేనే మానవ మనుగడ అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. విద్యావ్యవస్థలో గంగారం మండలం వెనుకబడి ఉండటం చాలా బాధాకరమైన విషయమని అన్నారు.పాఠశాలలపై సర్పంచులు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఏడిఏ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, మిషన్ భగీరథ ఈఈలు సురేందర్, కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలరాజు, తహసిల్దార్ రాము, విద్యుత్ శాఖ ఎస్ఈ జనగాం నరేష్, లతోపాటు వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.